ప్రాజెక్టుల నీటిమట్టం

| ప్రాజెక్టు | పూర్తిస్థాయి | ప్రస్తుతం | ఇన్‌ఫ్లో | అవుట్‌ఫ్లో |
|---|---|---|---|---|
| | నీటి మట్టం (అడుగులు) | | (క్యూసెక్కులు) | |
| సాగర్ (టీఎంసీలు) | 590 (312.0450) | 558.70 (229.3671) | 65,900 | 1,650 |
| మూసీ (టీఎంసీలు) | 645 (4.46) | 641.39 (3.54) | - | 139.84 |
| పులిచింతల (టీఎంసీలు) | 175 (45.77) | 153.017 (18.2313) | - | 5,000 |

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



## ఘాట్ రోడ్లతో లతీఫ్ సాహెబ్
# గుట్టకు మహర్దశ

నల్లగొండ పట్టణ నడిబొడ్డున ఉన్న లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టలను పర్యాటక, చారిత్రక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా రెండు గుట్టలకు వేర్వేరుగా ఘాట్‌రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఆర్‌అండ్‌బీశాఖ నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిధులు మంజూరు చేయించగా, టెండర్లు ఖరారు చేసిన అధికారులు పనులు ప్రారంభించారు. ఇక్కడ ఘాట్‌రోడ్డు నిర్మించాలని, తద్వారా సులువుగా గుట్టపైకి వెళ్లేందుకు వీలవుతుందని, ప్రతీ ఉర్సు సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలను స్థానికులు డిమాండ్ చేస్తున్న క్రమంలో ఈ ఏడాది నిధులు మంజూరయ్యాయి.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

» పర్యాటక, చారిత్రక ప్రాంతంగా వృద్ధి చెందుతుందనే ఆకాంక్ష » ఘాట్‌రోడ్ల కోసం పాతికేళ్లుగా డిమాండ్లు » ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి » వక్ఫ్‌బోర్డు అనుమతుల కోసం ఆర్‌అండ్‌బీ వెయిటింగ్ » వక్ఫ్‌భూములకూ రక్షణ కల్పిస్తామంటోన్న అధికారులు

మునుగోడు రోడ్డు నుంచి లతీఫ్ సాహెబ్‌గుట్టపైకి రూ.105కోట్లతో ఘాట్‌రోడ్డు, హౌసింగ్‌బోర్డు వైపు నుంచి బ్రహ్మంగారి గుట్టపైకి రూ.35కోట్లతో మరో ఘాట్‌రోడ్డుకు నిధులు మంజూరవగా, పనులు ప్రారంభించే క్రమంలో అభ్యంతరాలు రావడంతో నిలిచాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దాలని, సుమారు 25ఏళ్ల డిమాండ్ నెరవేరే సందర్భంలో పనులను అడ్డుకోవద్దని, పట్టణ నడిబొడ్డున గుట్టలను, ప్రార్థనా మందిరాలను చారిత్రక, పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే అవకాశాన్ని జారవిడిస్తే నష్టపోవాల్సి వస్తుందని, దీన్ని సానుకూలంగా పరిష్కరించి ఘాట్‌రోడ్ల నిర్మాణాలను యథావిధిగా కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

**పర్యాటక వృద్ధికి, ఉపాధికి అవకాశం**

స్థానికులు సుమారు పాతికేళ్లుగా కోరుతున్న ప్రకారం లతీఫ్ సాహెబ్ గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి ఆర్‌అండ్‌బీశాఖ రూ.105కోట్లు కేటాయించింది. మునుగోడు రోడ్డు నుంచి గుట్టపైకి 3.75కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించాలని డిజైన్లు నిర్ణయించి టెండర్లు సైతం ఖరారు చేశారు. ఈపనులను చేపట్టేందుకు నిర్మాణ సంస్థ సన్నద్ధమవుతున్న క్రమంలో రోడ్డు నిర్మాణంపై అభ్యంతరాలు రావడంతో పనులకు తాత్కాలికంగా బ్రేక్‌పడింది. గుట్టపైకి ఘాట్‌రోడ్డును ముందు వైపు నుంచి నిర్మించడం సాంకేతికంగా వీలుకాదని, అందువల్లే ఆర్‌అండ్‌బీ శాఖ వెనక వైపు నుంచి డిజైన్ రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక్కడ ఘాట్‌రోడ్డు నిర్మించడం వరకే ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉంటుందని, నిర్మాణం పూర్తయ్యాక రోడ్డు నిర్వహణ లతీఫ్ సాహెబ్ దర్గాను పర్యవేక్షించే వక్ఫ్‌బోర్డు పరిధిలోకి వెళ్తుందని ఆర్‌అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. రోడ్డు నిర్మించాక యాదగిరిగుట్ట, చెర్వుగట్టులో ఆయా దేవస్థానాలకు అప్పగించిన మాదిరిగానే ఇక్కడ కూడా లతీఫ్ సాహెబ్ దర్గా పరిధిలోకే వెళ్తుందని స్పష్టం చేస్తున్నారు. ఘాట్‌రోడ్డు నిర్మించి టోల్‌గేట్ ఏర్పాటు మొదలు దుకాణాల ఏర్పాటు వరకు సుమారు 200 మందికి ఉపాధి కలుగుతుందని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా గుట్టపైకి రోడ్డు వేస్తే రవాణా సులభమవడంతో దర్గాకి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని, ఆహ్లాదరకర వాతావరణం ఉండడంతో పర్యాటకుల తాకిడి కూడా ఉంటుందని, తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరగవుతాయని పేర్కొంటున్నారు. అదేవిధంగా గతంలో

- మిగతా 8వ పేజీలో...

**నిర్మాణ అనుమతుల కోసం వక్ఫ్ బోర్డుకు లేఖ రాశాం**

ఎల్ఎస్‌గుట్ట, బ్రహ్మంగారి గుట్టలపైకి రెండు ఘాట్ రోడ్లకు టెండర్లు ఖరారయ్యాయి. వక్ఫ్ స్థలమనే అభ్యంతరాలతో అనుమతి కోసం లేఖ రాశాం. వక్ఫ్ అధికారులు భూసేకరణ చేసి పనులు చేయాలని సూచించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. అనుమతుల కోసం ఉన్నతస్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. లతీఫ్ సాహెబ్ గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఈ ఘాట్‌రోడ్ల ప్రతిపాదనను ఆర్‌అండ్‌బీశాఖ చేపట్టింది. సమస్యలకు త్వరలో సానుకూల పరిష్కారం లభించి పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నాం.

- యాకూబ్, ఆర్‌అండ్‌బీ ఈఈ




పరిషత్ ఎన్నికలకు...

| జిల్లా | జడ్పీటీసీ / ఎంపీపీలు | ఎంపీటీసీ స్థానాలు |
|---|---|---|
| నల్లగొండ | 33 | 353 |
| సూర్యాపేట | 23 | 235 |
| యాదాద్రి | 17 | 178 |
| మొత్తం | 73 | 766 |

# తొలి అడుగు

» ప్రాదేశిక నియోజకవర్గాల సంఖ్య ఖరారు » ఉమ్మడి జిల్లాలో 73 జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు » ఎంపీటీసీ స్థానాలు 766

నల్లగొండ,జూలై 16 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తొలి అడుగు పడింది. రాష్ట్రంలో జిల్లా పరిషత్ అధ్యక్ష,మండల పరిషత్ అధ్యక్ష పదవులతో పాటు, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల సంఖ్యను రాష్ట్రప్రభుత్వం ఖరారు చేసింది. ఈమేరకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ బుధవారం వివరాలు వెల్లడించింది. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులతో పాటు 73 జడ్పీటీసీ స్థానాలు, మరో 73 ఎంపీపీ పదవులను ఖరారు చేసింది. మొత్తం 766 ఎంపీటీసీ స్థానాలను ప్రకటించింది. ప్రతి రెవెన్యూ మండలాన్ని ఒక జడ్పీటీసీ (జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం) స్థానంగా పరిగణించగా, ప్రతీ మండలానికి ఒక మండల పరిషత్ అధ్యక్ష పదవిని ఖరారు చేస్తూ ప్రకటించింది. ప్రతీ మండల పరిషత్‌కు కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన చేసింది.

## దేవరకొండలో ఫోన్ ట్యాపింగ్ కలకలం

దేవరకొండ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేవరకొండలో చర్చనీయాంశమైంది. చందంపేట మండల పీఏసీఎస్ చైర్మన్, పీసీసీ సభ్యుడు జాల నర్సింహారెడ్డి ఫోన్‌ట్యాపింగ్ అయిందని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నుంచి సమాచారం అందటంతో ఆయన ఈ నెల 15న విచారణకు నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. 2022 సంవత్సరం నుంచి తన కదలికలను 2022నుంచి ఫోన్ ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని తేలినట్లు చెప్పారు. ఇందుకు బాధ్యులపై వారిపై చర్య తీసుకోవాలని అధికారులను కోరినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో సిట్ అధికారులు వివరిస్తారని తెలిపారు. నర్సింహారెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేశారనే విషయమై దేవరకొండ నియోజకవర్గంలో చర్చ కొనసాగుతోంది.

## రేపటి నుంచి మూసీ నీటివిడుదల

» నాలుగు విడతల్లో ఆయకట్టుకు సాగునీరు
» 18న సాగర్ ఎడమకాల్వకు నీటి విడుదల
» ఎమ్మెల్యే బీఎల్ఆర్ వెల్లడి

7

## జగదీశ్‌రెడ్డిపై విమర్శలు సమంజసం కాదు



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్, చిత్రంలో భూపాల్‌రెడ్డి, బండా నరేందర్‌రెడ్డి

**సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతల ధ్వజం**

నల్లగొండ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): తుంగతుర్తిలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ, రేషన్ కార్డుల పంపిణీ అనేది కొత్తగా చేపట్టినట్లు ప్రత్యేక సభ పెట్టి రాజకీయ విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాంగ్రెస్ 19 నెలల పాలనలో ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రభుత్వ కార్యక్రమంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. బీసీల రిజర్వేషన్‌పై తీసుకవచ్చిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభిస్తుందన్నా నమ్మకం లేదని గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ రాష్ట్రాలల్లో గవర్నర్లు తిరస్కరించిన విషయం గుర్తు చేశారు. మంత్రులు జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయకుండా గాలి మోటారులలో తిరుగుతున్నానని ఎద్దేవా చేశారు. సమావేశంలో నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నిరంజన్ వలీ, మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చీర పంకజ్ యాదవ్, నలగాటి ప్రసన్నరాజు, బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి, కొండూరు సత్యనారాయణ, సింగం రాంమోహన్, జమాల్ ఖాద్రీ, అయితగోని యాదయ్య, వంగాల సహదేవ్ రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సిబ్బంది నిర్లక్ష్యంతోనే అస్వస్థత



విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

**సిబ్బంది పని తీరుపై డీఈవో ఆగ్రహం**

మర్రిగూడ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మెనూ పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థినులు అస్వస్థత గురైనట్లు డీఈవో భిక్షపతి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థినుల వసతి గృహాన్ని బుధవారం ఉదయం ఆయన తనిఖీ చేశారు. వండిన వంటలు, విద్యార్థుల తింటున్న భోజనాన్ని పరిశీలించారు. అంతకు ముందు విద్యార్థులతో మాట్లాడి అస్వస్థతకు గురైన వారి వివరాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉదయం భోజనంలో పచ్చడి వేసుకొని తింటున్నారని దీంతో కడుపు నొప్పికి గురై అస్వస్థతకు లోనవుతున్నారన్నారు. రాత్రి వేళలో సిబ్బంది హాస్టల్ వసతి గృహంలో ఎందుకు ఉండటంలేదని ప్రశ్నించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు కారణాలపై విచారణ చేపట్టినట్లు నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు ఆయన తెలిపారు. వారి వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేష్‌గౌడ్ ఎంఈవో బిట్టు శ్రీనివాస్, ఏఎస్‌వో జ్యోతి, ఉన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో నికర ఆదాయం

**ఉద్యానశాఖ జేడీ బాబు**

మునుగోడు రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుతో రైతులు నికర ఆదాయం పొందవచ్చని ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి.బాబు పేర్కొన్నారు. బుధవారం మునుగోడు మండలం, కల్వలపల్లి గ్రామంలో రైతు పగిళ్ల లింగస్వామి వ్యవసాయ భూమిలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్‌ను ఆయన ప్రారంభించి అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతీ రైతుకు కేవలం రూ.20 లకే ఆయిల్‌పామ్ మొక్కలను ఇస్తోందన్నారు. ఏటా ఎకరాకు రూ.4200 సబ్సిడీ, డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం, బీసీ, చిన్నకారు రైతులకు 90శాతం, ఓసీలకు 80శాతం రాయితీపై ఇస్తోందన్నారు. ఉద్యాన శాఖ అధికారి పిన్నపర్తి అనంతరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 6,500 ఎకరాలు కాగా, ఇప్పటికే 6,100 ఎకరాలకు రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అదేవిధంగా ఇప్పటికే జిల్లాలో ఆయిల్‌పామ్ దిగుబడి వస్తున్న రైతులు చాలా మంది ఉన్నారన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఏటా సుమారు రూ.1.50లక్షల నుంచి రూ.2.50లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యానశాఖ అధికారి రావుల విద్యాసాగర్, మండలం వ్యవసాయాధికారి పద్మజ, పతంజలి కంపెనీ జిల్లా మేనేజర్ డాక్టర్ కూనిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, ఏఈవో నరసింహ, పాలకూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.




ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన అధికారులు

**ఆయిల్‌పామ్ పంటను కొనుగోలు చేయనున్న పతంజలి సంస్థ..**

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ): జిల్లాలో ఆయిల్ పామ్ పంటను పతంజలి సంస్థ కొనుగోలు చేసేలా బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి సమక్షంలో కంపెనీ నిర్వహకులు, రైతుల మధ్య అంగీకారం కుదిరింది.

ఇక నుంచి పంట ఉత్పత్తులను కచ్చితంగా పతంజలి కంపెనీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రైతుల కూడా అదే కంపెనీకి విక్రయించాల్సి ఉంటుంది. కార్యక్రమంలో డీఎస్‌హెచ్‌వో అనంతరెడ్డి, హార్టికల్చర్ జేడీ బాబు, కంపెనీ జిల్లా మేనేజర్ మధుసూదన్‌రెడ్డితో పాటు నర్సింహారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వారంలో రెండు రోజులు 'ప్రజావాణి'

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ టౌన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి):ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంలో రెండు రోజులు 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నిశాఖల అధికారులతో కలిసి ప్రతీ బుధ, శని వారం మునిసిపాలిటీలో 'ప్రజావాణి' నిర్వహిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుకను అందించేందుకు పట్టణంలోని బైపాస్ రోడ్డులో సాండ్ బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో 15 రోజులపాటు పారిశుధ్య పనులు నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు పాత కార్డుల్లో చేర్పులకు అవకాశం ఇచ్చామన్నారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూ, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో 18వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణం మీదుగా వెళ్తున్న కోదాడ-జడ్చర్ల జాతీయ పనుల్లో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం అందజేస్తామన్నారు. మలి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి దివ్యాంగుల నుంచి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. డీఎస్పీ రాజశేఖరరాజు మాట్లాడుతూ, గంజాయి విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ గుణవేణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## భూసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

చందంపేట, జూలై 16 (ఆంధ్రజ్యోతి): తప్పులు పునరావృత్తంకాకుండా భూసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం చందంపేట మండలం అచ్చంపేటపట్టి సర్వేనెంబర్ 50లో జరుగుతున్న సర్వేను ఆయన తనిఖీచేశారు. పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూభారతి చట్టంలో భాగంగా అటవీ, ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించి నిజమైన రైతులకు న్యాయం చేస్తామన్నారు. అందులో భాగంగా బొల్లారంపట్టి, అచ్చంపేటపట్టి గ్రామాల్లో 12 మంది సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రైతులు అధికారులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీధర్‌బాబు, తదితరులు ఉన్నారు.



అచ్చంపేటపట్టిలో భూసర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో

## ప్రజా సమస్యలపై పోరాటాలు




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

నల్లగొండ రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రెండున్నర ఏళ్లలో ఎస్ఎల్‌బీసీ పూర్తిచేస్తామని చెప్పి పదేళ్ల పాలనలో జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేయలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన కాల వ్యవధిని ప్రకటించి సరిపడా నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసి నీటిని తరలించుకుపోయే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. మునుగోడు ప్రాంతంలోని కిష్టాపురం, గట్టుప్పల, చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రాంతాల్లో ఫార్మా కంపెనీలు నెలకొల్పేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని, వాటిని వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే చౌటుప్పల్‌లోని కెమికల్ కంపెనీ ద్వారా వెలువడే కాలుష్యంతో ఆ ప్రాంతం ప్రజలు తీవ్ర అనారోగ్యాల గురవుతున్నారని అన్నారు. ప్రస్తుతం రైతులు ఆయిల్‌పామ్ సాగుకు మక్కువ చూపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని, ఎస్సీ వర్గీకరణ చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్‌ను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా మహాసభలు దేవరకొండ పట్టణంలో విజవంతంగా ముగిశాయని అన్నారు. జిల్లా కమిటీలో మొత్తం 45 మందిని కౌన్సిల్ సభ్యులుగా, 13 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, గురిజ రామచంద్రం, వెంకటేశ్వర్లు, బొల్గురి నర్సింహ, ఎన్.రామలింగయ్య, కెఎస్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కమిటీ ఇదే:** జిల్లా కార్యదర్శిగా నెల్లికంటి సత్యాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, సహాయ కార్యదర్శులుగా పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, గురిజ రామచంద్రం, తిర్పారి వెంకటేశ్వర్లు, పబ్బు వీరాస్వామి, బొల్గురి నర్సింహ, నలుపరాజు రామలింగయ్య, రాగిపని అంజాచారి, బంటు వెంకటేశ్వర్లు, తూం బుచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

**ఎమ్మెల్సీ శంకర్‌నాయక్**

అడవిదేవులపల్లి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి ప్రజాపాలన దరఖాస్తులను, రెవెన్యూ సదస్సులో ప్రజలు, రైతులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేయాలని అధికారులకు సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రాగ్యానాయక్, డీటీ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# కళ్లకు గంతలతో.. సరిగమలు



కళ్లకు గంతలతో పియానోలు వినియోగిస్తున్న శ్రీష

● ఆస్ట్రేలియాలో ప్రతిభ చాటుతున్న హుజూర్‌నగర్ చిన్నారి
● 100కు పైగా ప్రదర్శనలు ● ప్రదర్శన ఇచ్చేందుకు స్వదేశానికి వచ్చిన శ్రీష

**ఆస్ట్రేలియాలో ఉంటున్న సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఊరె వెంకయ్య కుమారుడు శ్రీనివాస్, స్వాతిల కుమార్తె శ్రీష తన ప్రావీణ్యంతో సంగీత ప్రియులను అబ్బురపరుస్తోంది. నాలుగేళ్ల వయస్సు నుంచి సంగీత సాధన చేసిన శ్రీష ఆస్ట్రేలియాలో గానంతో పాటు పియానో వాయిస్తూ 100కు పైగా ప్రదర్శనలు ఇచ్చింది. ప్రస్తుతం 7వ తరగతి చ దువుతున్న శ్రీష అంతర్జాతీయ సంగీత క్షేత్రంలో సరిగమలు పలికిస్తోంది.**

(ఆంధ్రజ్యోతి - హుజూర్‌నగర్)

సంగీతానికి బాషా బేధం లేదని తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో శ్రీష గానం చేస్తూ సంగీతాభిమానుల మనసును దోచుకుంటోంది. కళ్లకు గంతలు కట్టుకుని ఒకేసారి రెండు పియానోలను పలికించి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గుర్తింపునకు అర్హత సాధించింది. ఆస్ట్రేలియాతో పాటు ఇండియాలోని హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాల్లో పలు ప్రదర్శనలు నిర్వహించింది.భారతీయ సంగీతం, భక్తి, సాంస్కృతికంపై మమకారంతో పెరిగిన చిన్నారి కర్ణాటక సంగీతంలోని క్లిష్టమైన స్వరాలను గానం చేస్తూ గుర్తింపు పొందింది. ఆస్ట్రేలియాలోని కాన్‌బెరాలోని భారత హైకమిషనర్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాంస్కృతిక కార్యక్రమాల్లో స్వరాలను అందిస్తూ ప్రతిభను చాటింది. ఇదిలాఉండగా ఆస్ట్రేలియాలో నిర్వహించిన సంగీత విభావరి సందర్భంగా ఇండియన్ హైకమిషనర్ నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. అనేక ప్రదర్శనల్లో ప్రతిభ కనబర్చి అక్కడి ఎమ్మెల్యేలు, ఎంపీల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. 2019 నుంచి ప్రతీ ఏడాది తెలుగు సంఘం నిర్వహించే ప్రతిష్ఠాత్మక రాగం-తానం-పల్లవి అనే శుద్ధ గాన పోటీల్లో విజేతగా నిలిచింది.



పురస్కారాలతో శ్రీష

### రాష్ట్రంలో ప్రదర్శన ఇచ్చేందుకు..

హైదరాబాద్ ప్రగాటి రిస్టార్‌లో లీమా అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 27 వరకు నిర్వహించనున్న సంగీత కళాకారుల ప్రదర్శనలో పాల్గొనేందుకు శ్రీష ఇండియాకు వచ్చింది. ప్రముఖ సంగీత గురువు రామాచారి వద్ద శిక్షణ పొందుతోంది. అదేవిధంగా మూల శ్రీలత వద్ద శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసిస్తోంది. ఈ నెల 13న హుజూర్‌నగర్‌లో స్పందన నాట్యమండలి అధ్యక్షుడు కొట్టు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కళోత్సవంలో పియానోతో ప్రదర్శన నిర్వహించి ఆకట్టుకుని ఆత్మీయ సన్మానాన్ని అందుకుంది. పన్నెండేళ్ల ప్రాయంలోనే సంగీత విభాగంలో అంతర్జాతీయ ప్రదర్శనలతో ప్రతిభను చాటుకుంటోంది.

# అయ్యప్ప గానం.. ఆయనకు ప్రాణం

**నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన గోవింద్ గిరి అయ్యప్ప స్వామి భక్తి గీతాలాపనకు ప్రసిద్ధి. స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆయన 20 ఏళ్లుగా గానసేవలో తరలిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ భాషలో కూడా పాటలు పాడారు. చుట్టుపక్కల ఏ గ్రామంలో అయి నా అయ్యప్పపడిపూజలు జరిగినా ఆయన గీతాలాపన ఉండాల్సిందే. భక్తిగీతాలు ఆలపిస్తూ అనేకమందిని గిరి అయ్యప్ప మాలధారణకు ప్రోత్సహించారు.**

- (ఆంధ్రజ్యోతి-చింతపల్లి)



చింతపల్లి మండల కేంద్రంలో జిరాక్స్ సెంటర్ నడుపుతూ గోవింద్‌గిరి జీవనం సాగిస్తున్నారు. గురుస్వామి చెనమోని రాములు ఆధ్వర్యంలో 20ఏళ్ల కిందట గిరి మాలధారణ ప్రారంభించారు. ప్రతీ ఏడాది కార్తీకమాసంలో 41రోజుల పాటు మాలలో ఉంటూ భక్తి గీతాలతో తన్మయం పొందుతారు. కేరళకు చెందిన సత్యనారాయణ గురుస్వామి స్ఫూర్తితో ఆసక్తి పెంచుకున్నారు.

### పాట పాడితే తన్మయత్వమే..

గోవింద్ గిరి మాలధరణ ప్రారంభించిన నాటి నుంచి వందల సంఖ్యలో భక్తిగీతాలు ఆలపిస్తూ ప్రత్యేక గుర్తింపుపొందారు. మండల పూజ, పడిమెట్ల, ఇతర పూజా సమయాల్లో గిరి పాటలతో భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందుతారు. అయ్యప్ప దేవాయ నమః, అభయ స్వరూపాయ నమః, 'స్వామి అయ్యప్ప, శరణం అయ్యప్ప నీవే గతి దేవా నన్ను బ్రోవగా ఇక రావా', మార్గశిర మధుమాసం, పవళింపు పాట ఊగు ఉయ్యాల నా స్వామి ఉయ్యాల, పాటలు ఆయనకు గుర్తింపుతెచ్చాయి. అదేవిధంగా తమిళంలోనూ ఆయన పాటలు పాడారు.

### సేవలకు గుర్తింపు...

గోవింద్ గిరి అయ్యప్పస్వామి గీతాలాపనతో పాటు సేవా కార్యక్రమాలతో తగిన గుర్తింపు తెచ్చుకున్నారు. 2019లో కేరళకు చెందిన అఖిల భారత అయ్యప్ప ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్పపూర్ అవార్డు అందుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు కూడా అనేకరకాల అవార్డులు అందజేశాయి.

**మా గురుస్వాములే స్ఫూర్తి**

నేను 20 ఏళ్లగా అయ్యప్ప దీక్ష తీసుకుంటున్నా. అప్పట్లో గురుస్వామి చెనమోని రాములుతో కలిసి పూజలకు వెళ్లేవాడిని. కేరళకు చెందిన తాంత్రిక గురుస్వామి సత్యనారాయణ భక్తిగీతాలపన నాలో ప్రేరణ కలిగింది. అప్పటి నుంచి అయ్యప్ప అఖండదీక్ష వ్యవస్థాపకుడు సత్యనారాయణ(కేరళ), చింతపల్లి సాయిసన్నిధి ట్రస్టు చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, వీహెచ్‌పీ జిల్లా నాయకుడు రాములు(గురుస్వామి) ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నా. నా భార్యాపిల్లల సహకారంతోనే అయ్యప్పస్వామి వారికి గాన సేవ చేసే భాగ్యం లభించింది.

- గోవింద్ గిరి(గురుస్వామి)

## పాముకాటుకు గురై యువకుడి మృతి



సైదులు(ఫైల్‌ఫొటో)

శాలిగౌరారం, జూలై 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున పాముకాటుకు యువకుడు మృతి చెందాడు. ఎస్‌ఐ సైదులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన ఓర్సు సైదులు(38) కూలీ పనిచేసుకుని జీవనం సాగిస్తున్నాడు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు నిద్రలేచి మూత్ర విసర్జనకు బయటకువెళ్లాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న కట్ల పాము మీద సైదులు ఎడమకాలు వేయడంతో కాటు వేసింది. వెంటనే ఇంట్లో ఉన్న భార్య రజితకు చెప్పాడు. ఆమె తెచ్చిన కర్రతో పామును కొట్టి చంపాడు. కొద్దిసేపటికి సైదులును ఆస్పత్రికి తీసుకు వెళ్లడానికి ఆటో మాట్లాడుతుండగా అపస్మారకస్థితిలో పడిపోయాడు. వెంటనే గ్రామంలోని ఆర్‌ఎంపీ వచ్చి సైదులును పరీక్షించే సమయానికే మృతి చెందాడు. సైదులు భార్య రజితో పాటు కుమార్తె, కుమారుడు ఉన్నారు. సైదులు సోదరుడు ఓర్సు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. తెలిపారు. సైదులు కుటుంబానికి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## మూడు తులాల పుస్తెల తాడు చోరీ

నార్కట్‌పల్లి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో నుంచి సుమారు 3 తులాల విలువైన పుస్తెలతాడును దొంగలు చోరీ చేశారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలకేంద్రంలో మంగళవారం రాత్రి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నార్కట్‌పల్లి పట్టణంలోని నల్లగొండ రోడ్డులో అలుగుబెల్లి స్వామిరెడ్డి, రాధిక అనే వృద్ధదంపతులు నివసిస్తున్నారు. వీరిలో స్వామిరెడ్డికి పూర్తిగా కళ్లు కనపడవు. రోజు మాదిరిగానే ఇంట్లో నిద్రిస్తుండగా మంగళవారం అర్ధరాత్రి మూత్రవిసర్జన కోసం స్వామిరెడ్డి లేచి తలుపులు తీశాడు. అదే అదునుగా దొంగ ఇంటి లోపలికి ప్రవేశించి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఇంట్లో వేరే మంచంపై నిద్రిస్తున్న అతడి భార్య రాధిక మెడలోని సుమారు 3 తులాల పుస్తెలతాడుతో పాటు ఇంట్లో దాచిన సుమారు రూ.4వేలను తీసుకెళ్లాడు. తెల్లవారుజామున గుర్తించిన రాధిక ఈ విషయాన్ని బంధువులకు చెప్పారు. చోరీ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలంలో వేలిముద్రలను సేకరించారు.

## ఇసుక డంప్ స్వాధీనం

హుజూర్‌నగర్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని మాధవరాయనిగూడెం సమీపంలో 25 టిప్పర్ల ఇసుకను అక్రమంగా తరలించి నిల్వచేయగా సీజ్ చేసినట్లు తహసీల్దార్ నాగార్జునరెడ్డి తెలిపారు. రామస్వామి గట్టు వద్ద మోడల్‌కాలనీ ఇళ్ల కోసం గతంలో నిల్వ చేసిన ఇసుకను కొంతమంది అక్రమంగా వేపలసింగారం, హుజూర్‌నగర్ ప్రాంతాలకు తరలించారని ఆయన తెలిపారు. స్థానికుల ఫిర్యాదుమేరకు తనిఖీ చేసి సీజ్ చేశామన్నారు.

## ఎస్పీ ఆదేశాలతో తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ కాంత్రికుమార్

నార్కట్‌పల్లి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తు పదార్థాల రవాణా నియంత్రణలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాలతో పట్టణంలో పలుచోట్ల నార్కోటిక్ డాగ్‌తో తనిఖీ చేపట్టినట్లు నార్కట్‌పల్లి ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు. మాదక ద్రవ్యాలను గుర్తించే నార్కోటిక్ డాగ్‌తో బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. పలు వ్యాపారసంస్థలు, హోటళ్లు, బస్టాండ్‌లు, జనసంచారం ఉండే ప్రదేశాలు, కొరియర్ కేంద్రాలను తనిఖీచేశారు. బస్టాండ్‌లో నిలిపి ఉన్న బస్సుల్లోని ప్రయాణికుల బ్యాగులను డాగ్‌తో తనిఖీ చేయించారు. ఎస్‌ఐ వెంట నార్కోటిక్ డాగ్ ట్రైనర్ మహేశ్, స్థానిక పోలీసులు ఉన్నారు.

## నల్లగొండ సబ్‌రిజిస్ట్రార్ రఘువర్ధన్ సస్పెన్షన్

నల్లగొండ, జూలై 16 (ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లాకేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్-1 రఘువర్ధన్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంత్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మైనర్ ప్రాపర్టీ విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు సస్పెన్షన్ వేటు వేశారు. రఘువర్ధన్ సస్పెన్షన్ విషయాన్ని ఇన్‌చార్జి డీఆర్ ఎం.రవీందర్ రావు ధ్రువీకరించారు.సస్పెన్షన్ విషయాన్ని సబ్‌రిజిస్ట్రార్ రఘువర్ధన్‌కు తెలియపర్చామన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగలను పట్టించిన వేలిముద్రలు

● అనుమానితుల వేలిముద్రలను పరిశీలించిన పోలీసులు
● పాత నేరస్థులుగా గుర్తించిన డివైస్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పాప్లాన్ పరికరం(వేలిముద్రల పరికరం) పట్టించింది. తమిళనాడుతో పాటు తెలుగు రాష్ట్రాల్లో చోరీలు చేసిన వీరి నుంచి రూ.12 లక్షల విలువైన బంగారు అభరణాలు, రూ.25 వేల నగదు, మొబైల్‌ఫోన్, బైకు స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన బీసపోగు శ్యాంసన్, బాపట్ల మండలకేంద్రానికి చెందిన కందరకొండ కృష్ణకిషోర్, కాకినాడకు చెందిన దర్మడి దుర్గాప్రసాద్‌లు కొంతకాలంగా నల్లగొండ జిల్లాలో తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేస్తున్నారు. అదేవిధంగా ద్విచక్రవాహనాల డిక్కీల నుంచి చోరీలు చేస్తున్నారు. వీరిని పట్టుకునేందుకు ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్న సమయంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు చందంపేట మండలం పోలేపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద అనుమానాస్పదంగా ద్విచక్రవాహనంపై ఇద్దరిని ఆపి పాప్లాన్ డివైస్(వేలిముద్రల తనిఖీ) పరికరంతో పరిశీలించారు. ఇందులో బీసపోగు శ్యాంసన్, కందరకొండ కృష్ణకిషోర్‌లు పాతనేరస్థులుగా గుర్తించారు. వారిద్దరిని విచారించగా బీసపోగు శ్యాంసన్ జైలు నుంచి విడుదలైన తరువాత ఇంటి తాళాలు పగుల గొట్టి దొంగతనాలు చేసినట్లు తెలిసిందని డీఎస్పీ తెలిపారు. చందంపేట, వాడపల్లి, చింతపల్లి, ఇబ్రహీంపేట, నేరడుచర్ల, ఏపీలోని బెల్లంకొండ, బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌లో మొత్తం 9 దొంగతనాలతో పాటు రెండు డీక్కీ దొంగతనాలను కిషోర్‌తో కలిసి శ్యాంసన్ చేశాడన్నారు. వీరిద్దరికి చర్లపల్లి జైలులో పరిచయం ఏర్పడిందన్నారు. వీరిపై తమిళనాడుతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయని వివరించారు.

**● బంగారం విక్రయించేందుకు రాగా..**

నల్లగొండ పట్టణ పరిధిలో గస్తీ తిరుగుతున్న పోలీసులకు బంగారం విక్రయించేందుకు బంగారు దుకాణం వద్దకు ఓ వ్యక్తి అనుమానాస్పదంగా వచ్చినట్లు సమాచారం వచ్చిందని డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. పోలీసులు అక్కడికి చేరుకొని అతడిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన దర్మడి దుర్గాప్రసాద్‌గా తెలిపారన్నారు. జల్సాలకు అలవాటు పడి తాళం వేసిన ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేస్తున్నట్లు గుర్తించినట్లు డీఎస్పీ తెలిపారు. నల్లగొండ వన్‌టౌన్ పరిధిలో మూడు దొంగతనాలు చేశాడన్నారు. డీఎస్పీ కే శివరాంరెడ్డి పర్యవేక్షణలో ముగ్గురు దొంగలను పట్టుకున్న నల్లగొండ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, డిండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీసన్న ఆధ్వర్యంలో సీసీఎస్ ఎస్‌ఐ శివకుమార్, విజయ్‌కుమార్, వాడపల్లి ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి, సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి, నాగరాజు, వహీద్‌పాషా, సీసీఎస్ కానిస్టేబుల్స్ గులాం దస్తగిరి, గణేష్‌లను ఎస్పీ అభినందించి రివార్డులను ప్రకటించారు.

# అధిక వడ్డీ ఇస్తామని అసలుకు ఎసరు

● రూ.32 లక్షలతో ఉడాయించిన వ్యాపారి ● అరెస్ట్ చేసిన పోలీసులు



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖరరాజు

మిర్యాలగూడ టౌన్, జూలై 16(ఆంధ్రజ్యోతి): అధికవడ్డీ ఇస్తామని ఆశ చూపి రూ.32 లక్షలు వసూలు చేసి ఉడాయించిన నిందితులను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు అరెస్ట్‌చేశారు. బుధవారం మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలను డీఎస్పీ రాజశేఖరరాజు వెల్లడించారు. హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన బండి సంధ్య పట్టణంలోని పలువురి వద్ద అధికవడ్డీ ఆశ చూపి డబ్బు వసూలు చేసింది. ఆ డబ్బును మరింత వడ్డీకి ఇతరులకు ఇచ్చి రొటేషన్ చేస్తానని చెప్పి సొంత ఖర్చులకు, విలాసాలకు వాడుకుంది. అప్పు ఇచ్చి అడిగిన వారికి తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇలా తొమ్మిది మంది బాధితుల నుంచి సుమారు రూ.32 లక్షలు వసూలు చేసింది. ఈ క్రమంలో పట్టణంలోని సుందర్‌నగర్‌కు చెందిన అవిరెండ్ల అఖిల్‌తో కలిసి ఫ్రెండ్స్ లక్కీ స్కీంను ప్రారంభించింది. డ్రాలో గెలుపొందిన సభ్యులకు రూ.15 వేల విలువ చేసే వస్తువులను ఇస్తామని నమ్మబలికి ప్రతి నెలా రూ.1000 చొప్పున 15 నెలలు డబ్బులు వసూలు చేసింది. అయితే సభ్యులెవరికీ తిరిగి చెల్లించకుండా ఉడాయించడంతో బాధితులు ఫిర్యాదు చేయగా విచారించి నిందితులను అరెస్ట్ చేసి, లక్కీ స్కీం పత్రాలు, అధిక వడ్డీలకు తీసుకున్న బాండ్ పేపర్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐలు మోతీరాం, సోమనర్సయ్య, ఎస్‌ఐ సైదిరెడ్డి, పీసీలు సంధ్య, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.


## మూత్రశాలల్లో దుర్వాసన వస్తోంది.. ఏం చేస్తున్నారు?



మధ్యాహ్నం భోజన వంటలను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీదేవి

మర్రిగూడ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఆదర్శ పాఠశాలలో మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉండటంపై నల్లగొండ జిల్లా చండూరు ఆర్డీవో శ్రీదేవి తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం ఆమె ఆదర్శ పాఠశాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం కడుపునొప్పితో అస్వస్థతకు గురైన విద్యార్థినులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఇన్‌చార్జి వెంకటేష్‌గౌడ్‌ను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉండి, దుర్వాసన వస్తుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందితో పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆమె వెంట ఎంఈవో బిట్టు శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, డీటీ చంద్రశేఖర్, ఆర్‌ఐ పాండురంగారెడ్డి, సిబ్బంది ఉన్నారు

# నిత్యం రద్దీ.. అయినా నిర్లక్ష్యం






ప్రమాద సూచక బోర్డులు లేని అనాజీపురం-నందనం, నందనం-నాగిరెడ్డపల్లి దారిలోని మూలమలుపులు

(ఆంధ్రజ్యోతి-భువనగిరి రూరల్)

దేశ ఆర్థికరాజధాని ముంబైకి వెళ్లే మార్గంలో సంగారెడ్డి-చిట్యాల(161ఏఏ) మధ్య ఉన్న అంతర్రాష్ట్ర రహదారిపై మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై అధికారులు ఎటువంటి సూచికలు బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నారు.

భువనగిరి జిల్లా కేంద్రం నుంచి నల్లగొండ వైపుగా నాగిరెడ్డిపల్లి, వలిగొండ, రామన్నపేట, చిట్యాల వరకు 191ఏఏ రహదారి విస్తరించి ఉంది. ఈ దారి ఇటు హైదరాబాద్-భూపాలపల్లి(165 హైవే) అటు చిట్యాల వద్ద హైదరాబాద్-విజయవాడ(63) జాతీయ రహదారులను కలుపుతుంది. ఈ రహదారి నిర్వహణను గతంలో ఆర్అండ్‌బీ శాఖ పర్యవేక్షించేది. అయితే నాలుగేళ్ల కిందట జాతీయ రహదారుల సంస్థకు అప్పగించారు. అయితే వారు మరమ్మతులు, సూచిక బోర్డులు ఏర్పాటు తదితర అంశాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై మలుపులు ప్రమాదకరంగా మారాయి. చీకట్లో ఇక్కడ మలుపు ఉందన్న సంగతి కూడా తెలియని పరిస్థితి. అధికారులు కనీసం సూచిక బోర్డులు కూడా ఏర్పాటుచేయలేదు. భువనగిరి మండలంలోని నందనం, అనాజీపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల పరిధిలోని మూలమలుపుల వద్ద గతంలో ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో మృత్యువాతపడ్డారు.

**సూచికబోర్డులు ఏర్పాటుచేయాలి**



రహదారిపై మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటుచేయాలి. మూలమలుపుల వద్ద ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలి. రెండు హైవేలను కలుపుతుండటంతో ఈ దారిలో నిత్యం రద్దీ ఉంటుంది. రాత్రి వేళల్లో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలను గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారిపై వేగ నియంత్రణ చర్యలతో పాటు సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలి.

గాదె శేఖర్, నాగిరెడ్డిపల్లి గ్రామం

# ఏఐ మాస్టర్

● యాదాద్రిభువనగిరి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఏఐ సాంకేతికతతో బోధన
● విద్యార్థుల్లో పెరుగుతున్న అభ్యసన సామర్థ్యాలు



జమీలాపేటలో ఏఐ పాఠాలను వింటున్న విద్యార్థులు

(ఆంధ్రజ్యోతి-బీబీనగర్)

బడిలో పంతుళ్లు పాఠాలు బోధిస్తారు. మధ్యమధ్యలో చెప్పేవి అర్థం అవుతుందా అని విద్యార్థులను అడుగుతుంటారు. ఒకవేళ అర్థం కాకపోతే మరోసారి చెబుతారు. విద్యార్థుల్లో సామర్థ్యాలకు పరీక్ష పెట్టేందుకు హోంవర్క్ ఇస్తారు. పరీక్షలు నిర్వహిస్తారు. ఎంత చెప్పినా చెవికి ఎక్కించుకోని విద్యార్థులను విసుక్కుంటారు. అయితే కొత్త మాస్టర్‌కు అలాంటివేవీ ఉండవు. పాఠాలు చెబుతుందీ, ప్రశ్నలు వేస్తుంది. సమాధానం ఆధారంగా నువ్వేంటో నీ సామర్థ్యం ఏపాటిదో పసిగడుతుంది. సరైన సమాధానం చెప్పకపోతే ఎక్కడ ఎలా చెప్పలేకపోయావో వివరిస్తుంది. ఆ తర్వాత నీ సామర్థ్యానికి తగ్గట్టుగా పాఠాలను బోధిస్తుంది. నువ్వు మెరుగుపడే కొద్దీ పాఠ్యాంశాల స్థాయిని పెంచుకుంటూ పోతోంది. ఆ మాస్టర్ పేరే ఏఐ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్). విద్యాభ్యాసంలో వెనుకబడిన విద్యార్థుల్లో ప్రమాణాలను పెంపొందించేందుకు విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ పరిజ్ఞానంతో పాఠాలు బోధించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. యాదాద్రిభువనగిరి జిల్లాలోని 14పాఠశాలల్లో ఈ విధానం అమలవుతోంది. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు ఏఐ పాఠాలు చెబుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపు కోసం ఏఐతో అభ్యాసన విధానాన్ని ప్రవేశపెట్టింది. 'పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్' కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ అమలుచేస్తోంది. జిల్లాలో తొలివిడతగా మార్చి నెలలో తొమ్మిది పాఠశాలల్లో అమలుపరచగా ఇటీవల మరో ఐదు పాఠశాలల్లో ఏఐ బోధన ప్రారంభించింది. ముఖ్యంగా ఆంగ్లం, గణితం, తెలుగు సబ్జెక్టులలో వెనకబడుతున్న విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు ఏఐ ద్వారా బోధిస్తున్నారు. వ్యక్తిగతంగా శ్రద్ధ పెట్టి వారి స్థాయిలో విషయం (కంటెన్)అర్థమయ్యేలా చెబుతుంది. పైతరగతుల పాఠాలను సులభంగా అర్థం చేసుకునేలా తీర్చిదిద్దుతుంది.విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా వీడియోపాఠాలను కంప్యూటర్‌లో ప్రదర్శిస్తుంది.

**వ్యక్తిగత అభ్యసనం ఇది..**

విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనం అందించడమే లక్ష్యంగా సాగుతోంది. ఏఐ డేటా విశ్లేషణ ద్వారా విద్యార్థి అభ్యసన స్థాయికి అవసరమైన డిజిటల్ కంటెంట్‌ను కంప్యూటర్ అందిస్తుంది. విద్యార్థులు ఏఅంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి నేర్చుకోవడానికి ఈ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. ఇందుకోసం అవసరమైన కంప్యూటర్లను ప్రభుత్వం అందచేసింది. తరగతుల వారీగా గణితం, ఆంగ్లం, తెలుగు పాఠాలను ఈ కంప్యూటర్లలో అప్‌డేట్ చేశారు.

### ఏఐ అంతా తానై..

కంప్యూటర్లలో పాఠశాల సారాంశం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేస్తుంది. ముందు వీడియోలో పాఠం వస్తుంది, అనంతరం ఆ పాఠంపై కొన్ని ప్రశ్నలు ఇస్తుంది. వాటికి సమాధానం ఇచ్చిన విద్యార్థుల సామర్థ్యాన్ని ఏఐ అంచనా వేస్తుంది. వారి సామర్థ్యానికి తగిన వీడియోపాఠాలను తదుపరి ప్రచారం చేస్తుంది. పరీక్షలో జవాబులు తప్పుగా రాస్తే ఎందుకు ఎలా తప్పు చేశామో ఏఐ చెప్పేస్తుంది. తప్పులను విశ్లేసిస్తుంది. ఆ విద్యార్థి చేసిన తప్పులను తెలుసుకుని సరిదిద్దుకునేలా అవకాశం కల్పిస్తుంది. తద్వారా విద్యార్థులలో ప్రమాణాలు పెరుగుతున్నాయి. ఆయా తరగతుల ఉపాధ్యాయులు వారానికి ఒకసారి ఈ పాఠాలను ఇంటర్నెట్‌లో అనుసంధానం చేస్తారు. తద్వారా ఆ డేటాను రాష్ట్ర కార్యాలయానికి దానంతటా అదే వెళ్తుంది.

**విద్యార్థుల్లో ప్రమాణాలు పెరుగుతున్నాయి**



పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ విధానాన్ని 14 స్కూళ్లలో అమలుచేస్తున్నాం. ఇప్పటికే కావాల్సిన కంప్యూటర్లను పాఠశాలలకు అందచేసి ఇంటర్నెట్ సదుపాయాలను కల్పిస్తున్నాం. వాటి ద్వారా పాఠాలు నేర్పిస్తున్నాం. ఏఐ విధానం అమలవుతున్న పాఠశాలలోని విద్యార్థుల్లో బేసిక్ విద్యాప్రమాణాలు, అభ్యసించే సామర్థ్యం పెరుగుతున్నాయని డిజిటల్ అధ్యయన పట్టికలు మెరుగవుతున్నట్లు పాఠశాలల నుంచి నివేదికలు వస్తున్నాయి.

కె సత్యనారాయణ , డీఈవో, యాదాద్రి జిల్లా

## సాహిత్య సదస్సును విజయవంతం చేయాలి



సదస్సు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

నల్లగొండ టౌన్, జూలై 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 20న నల్లగొండలో నిర్వహించనున్న యువ కవి సమ్మేళనం, సాహిత్య సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ సాహితీ సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ కోరారు. జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్‌తో కలిసి బుధవారం కరపత్రం ఆవిష్కరించారు. యువత అభ్యుదయ భావాలు గల సాహిత్యంపై అవగాహన ఉండి సమాజాభివృద్ధిలో తెలంగాణ సంస్కృతిని విలువలు కాపాడడానికి కృషి చేయాలన్నారు. ఎన్జీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెల్దండి శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ 'వర్తమాన పరిస్థితులు రచయితల స్పందన' అనే అంశంపై సాహితీవేత్త డాక్టర్ నందిని సిదారెడ్డి ప్రసంగిస్తారని, మరో అంశం శ్రీశ్రీ మహాప్రస్థానం పుస్తక పరిచయంపై కవి, అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ ఏ. శ్రీనివాస్, డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ స్వామి, డాక్టర్ అనిల్ అబ్రహం, డాక్టర్ అరుణ, డాక్టర్ జోష్న, డాక్టర్ మధుకర్‌రెడ్డి, డాక్టర్ సిద్దేశ్‌గౌడ్, డాక్టర్ వేముల వెంకటేశం, తరుణోజు భీష్మాచార్య, మోతుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో బుద్ధిస్ట్ థీమ్ పార్కుకు ఏర్పాటుకు సన్నాహాలు



బుద్ధవనంలో ఖమ్మం జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి

నాగార్జునసాగర్, జూలై 16(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి సమీపంలో ఎనిమిది ఎకరాల్లో బుద్ధిస్ట్ థీమ్ పార్కు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఖమ్మం జిల్లా పర్యాయక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి తెలిపారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనం ప్రాజెక్టును బుధవారం సందర్శించారు. బుద్ధవనంలో ఉన్న చరిత వనం, జాతక వనం, స్థూప వనం, ధ్యాన వనం, మహాస్తూపాలను పరిశీలించారు. బుద్ధవనం విశేషాలను వారికి స్థానిక పర్యాటకశాఖ గైడ్ సత్యనారాయణ ఆయనకు వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు సాగర్ బుద్ధవనాన్ని సందర్శించినట్లు తెలిపారు. నివేదికను ఖమ్మం జిల్లా కలెక్టర్, పర్యాటక శాఖ అధికారులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు

## ప్రతిభ కనబరిస్తే విమాన ప్రయాణం

● కేజీబీవీ విద్యార్థినులకు కలెక్టర్ ప్రత్యేక ఆఫర్



కేజీబీవీ బాలికలతో మాట్లాడుతున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిడమనూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నిడమనూరులోని కేజీబీవీ విద్యార్థినులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక ఆఫర్ ఇచ్చారు. పాఠశాలలో టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపి టాపర్లుగా నిలిస్తే విమానంలో వైజాగ్ టూర్‌కు పంపించనున్నట్లు తెలిపారు. 9, 10 తరగతుల విద్యార్థినులను డిసెంబరు నెలలో రామోజీ ఫిలింసిటీ టూర్‌కు పంపిస్తామని హామీ ఇచ్చారు. బుధవారం రాత్రి మండలకేంద్రంలోని కేజీబీవీని ఆమె తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను, మౌలిక వసతులు, వంట గది, స్టోర్ రూము, డ్రైనేజీ సిస్టమ్, భోజనం, కూరగాయలను పరిశీలించారు. పాఠశాల మొత్తం కలియతిరిగారు. బాలికలకు నాణ్యమైన భోజనంతో పాటు గుణాత్మకమైన విద్యనందించాలని సిబ్బందిని ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి విద్యార్థినుల నుంచి సమాధానాలు రాబట్టారు. బాలికలతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీని చూశారా అని ప్రశ్నించగా లేదని విద్యార్థినులు చెప్పారు. డిసెంబరు నెలలో పాఠశాలలోని 9, 10 తరగతులకు చెందిన 80 మంది బాలికలకు రామోజీ ఫిలిం సిటీని చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో గుర్రం వెంకటేశం, ఎంఈవో లావూరి వెంకన్న, ఏఈ పీఆర్ సాయిప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్సీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణారెడ్డి



నేరేడుచర్ల, జూలై 16(ఆంధ్రజ్యోతి): జాతీయ మానవహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి నియమితులయ్యారు. సంఘం జిల్లా చైర్మన్ వట్టికూటి లక్ష్మణ్‌గౌడ్ బుధవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బుద్దిబడిగ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు తనను నియమించారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఆకట్టుకున్న 'అమ్మ చెక్కిన బొమ్మ'



నల్లగొండ, జూలై 16: నల్లగొండలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాటకోత్సవాలను రెండో రోజు బుధవారం రాత్రి నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ ఆధ్వర్యంలో వెంకట్ గోవాడ దర్శకత్వంలో రూపొందించిన అమ్మ చెక్కిన బొమ్మ నాటికలను ప్రదర్శించారు. విభిన్న శరీరతత్వ స్వభావం గలవారిని అర్థం చేసుకోవాలనే విధంగా ఇతివృత్తం సాగింది. మిత్ర క్రియేషన్ హైదారాబాద్ ఆధ్వర్యంలో 'ఇది రహదారి కాదు' అనే నాటికను ప్రదర్శించారు. దారి తప్పిన యువ జంటను చక్కదిద్దిన దృశ్య రూపకాన్ని ప్రదర్శించారు.

# 'బడిబాట' కృషి.. అడ్మిషన్ల సందడి



విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఉపాధ్యాయులు

- గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఉపాధ్యాయుల ప్రచారం
- విద్యార్థులు సాధించిన విజయాలతో కరపత్రాలు
- ప్రభుత్వ సహకారం, ప్రైవేట్ భారాన్ని వివరించిన వైనం
- ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రుల చూపు

**ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెరుగుతోంది. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం, ఉపాధ్యాయులు చేపట్టిన కృషి ఫలిస్తోంది. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు గ్రామాల్లోని ప్రతి ఇల్లూ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు వంటి గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా ర్యాలీలు, విద్యాసదస్సులు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.**

- మోటకొండూరు, ఆంధ్రజ్యోతి

యాదాద్రిభువనగిరి జిల్లా మోటకొండూరు మండల వ్యాప్తంగా ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 14 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. అందులో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగింది. మండలవ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో 384మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. అందులో 35 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చినవారు ఉన్నారు.

### గ్రామాల్లో ముమ్మర ప్రచారం..

'మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మా పాఠశాలల్లో విద్యతో పాటు అన్ని సదుపాయాలు, వసతులు కల్పిస్తున్నామని ఉపాధ్యాయులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన విజయాలను కరపత్రాల్లో ముద్రించి పంపిణీ చేశారు. ప్రభుత్వ సహకారం, ప్రైవేట్ భారాన్ని వివరించి విద్యార్థుల తల్లిదండ్రులను ఆలోచింపజేశారు. దీంతో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరిగింది.

### సొంత ఖర్చులతో రవాణా సౌకర్యం

మోటకొండూరు మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు మండలంలోని చామపూర్ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ సొంత నిధులతో ఒక్కో విద్యార్థిపై నెలకు వెయ్యి రూపాయలు వెచ్చించి ఆటోలు ఏర్పాటు చేసి విద్యార్థులను పాఠశాలలకు తీసుకొస్తున్నారు. మోటకొండూరు మండలానికి పక్కనే ఉన్న భువనగిరి మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కో విద్యార్థి పైన నెలకు రూ.1500 వెచ్చించి టాటా సుమోను మాట్లాడుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్నారు. అదేవిధంగా ఆత్మకూరు(ఎం) మండలంలోని సింగారం గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు వెచ్చించి మండలంలోని చామపూర్ ప్రాథమిక పాఠశాలకు పంపుతున్నారు.



సొంత నిధులతో విద్యార్థులను ప్రైవేట్ వాహనంలో పాఠశాలకు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులు (ఫైల్)

### లక్ష్యాలను నిర్దేశించాం



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు లక్ష్యాలను నిర్దేశించాం. ఉపాధ్యాయులు ఫిబ్రవరి నెలలోనే బడిబాట చేపట్టి తల్లిదండ్రులను కలిసి గుణాత్మక విద్యను అందిస్తామనే భరోసా కల్పిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో విద్యార్థుల అడ్మిషన్లు పెరుగుతున్నాయి.

- కె. సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి, యాదాద్రి భువనగిరి.

### అన్ని వసతులు కల్పిస్తున్నాం



ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యతోపాటు 6 నుంచి 10 వరకు తెలుగు మాధ్యమంతో పాటు పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో బోధన చేస్తున్నాం. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు లక్షల్లో ఖర్చు చేసి ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేదు.

- కేతిరెడ్డి రఘురాంరెడ్డి, ఎంఈవో.

# మాటలతో కాలయాపన వద్దు

● పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించాలి ● అధికారులను నిలదీసిన చర్లగూడెం భూనిర్వాసితులు



దీక్షా శిబిరం వద్ద భూనిర్వాసితులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

మర్రిగూడ, జూలై 16(ఆంధ్రజ్యోతి): 'మోసపూరితమైన మాటలు చెబుతూ పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారు' అని చర్లగూడెం రిజర్వాయర్ భూనిర్వాసితులు అధికారులను నిలదీశారు. పునరావాసం, ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసితులు నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం చర్లగూడెం రిజర్వాయర్ క్యాంప్ కార్యాలయం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరుకున్నాయి. తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ దీక్ష శిబిరం వద్దకు చేరుకొని వారితో మాట్లాడారు. పనులు అడ్డుకోవద్దని, సహకరించాలని కోరారు. అర్హులైన బాధితులందరికీ ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పిస్తుందని, దీక్షను విరమించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ 12సంవత్సరాల నుంచి పునరావాసం, ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని పలుమార్లు రిజర్వాయర్ పనులు అడ్డుకున్న ప్రతి సందర్భంలో మీకు న్యాయం చేస్తామని, సహకరించాలని చెప్పి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని అధికారులను ప్రశ్నించారు. పునరావాసం ఆర్‌అండ్‌ఆర్ ప్రత్యేక ప్యాకేజీ చెల్లించే వరకు రిజర్వాయర్ నిర్మాణం పనులు అడ్డుకుంటామని, అప్పటి వరకు దీక్షను విరమించేది లేదని స్పష్టం చేశారు. భూనిర్వాసితులకు తహసీల్దార్ శ్రీనివాస్ ఎంత నచ్చజెప్పినా వినకపోవడంతో ఆయన వెనుదిరిగారు.

### కలెక్టర్ హామీతో దీక్ష విరమణ

భూనిర్వాసితులు మూడు రోజులుగా చేపట్టిన ధర్నాకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించారు. కలెక్టర్ తరుపున చండూరు ఆర్డీవో శ్రీదేవి, మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ బుధవారం సాయంత్రం నిర్వాసితులతో మాట్లాడారు. చింతపల్లి మండలం వర్కల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 173లో 35 ఎకరాల భూమిని భూ నిర్వాసితుల పునరావాసం కోసం స్థలం సేకరించామన్నారు. ఈ భూ సేకరణ ప్రక్రియ 10 రోజుల్లో ప్రారంభమవుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారని ఆర్డీవో తెలిపారు. దీక్ష విరమిస్తున్నామని భూ నిర్వాసితులు ప్రకటించారు.

# యాదగిరిగుట్టలో శాస్త్రోక్తంగా నిత్యపూజలు

యాదగిరిగుట్ట, జూలై 16(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో నిత్య పూజలు బుధవారం వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వామిఅమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయం భువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను అభిషేకరించారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అంకార వెండి జోడు సేవలు నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు కొనసాగాయి. కొండపైన శివాలయంలో పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.16,93,082 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.



నిత్య కల్యాణోత్సవ పర్వాలు నిర్వహిస్తున్న అర్చకులు

### ఆకట్టుకున్న కళాకారుల నృత్య ప్రదర్శన



ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేందుకు ఆలయంలో ధార్మిక, సాహిత్య, సంగీత సభలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఖతర్ దేశం నుంచి ఆంధ్ర కళావేదిక ద్వారా వీ2 డాన్స్ అకాడమీ శ్రీ వెంకటప్రభు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. హైదరాబాద్‌లో ఉండే వీరు ఖతర్ దేశంలో అకాడమీ ద్వారా ప్రదర్శనలు ఇస్తున్నట్లు తెలిసింది. గత ఏడాది అకాడమీ నుంచి ప్రదర్శన ఇచ్చేందుకు దేవస్థానాన్ని సంప్రదించగా వర్షాలు కురవడంతో అవకాశం లభించలేదు. కాగా, ఖతర్ దేశంలో వేసవి సెలవులు ఉన్నందున భారత దేశంలో ప్రముఖ దేవాలయాల్లో నృత్య ప్రదర్శన ఇచ్చేందుకు ఇక్కడకు వచ్చారు. యాదగిరిగుట్ట ఆలయంలో కూచిపూడి నృత్యం ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

మఠంపల్లి: మట్టపల్లి లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత లక్ష్మీనరసింహుడి నిత్యకల్యాణాన్ని వేదపండితులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆర్జిత కైంకర్యాలు జరిగాయి. అనంతరం మాంగల్యధారణ, యజ్ఞోపవీత ధారణల అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం జరిగింది. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్ పాల్గొన్నారు.

# సాగర్ నీటిమట్టం 558.70 అడుగులు

నాగార్జునసాగర్/మిర్యాలగూడ/కేతేపల్లి/సూర్యాపేటరూరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద రాక నిలకడగా కొనసాగుతోంది. బుధవారం ఎగువ నుంచి 65,900 క్యూసెక్కుల వరద రాగా, సాగర్ నీటిమట్టం 558.70 అడుగులకు చేరింది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు)కాగా, బుధవారం సాయంత్రం 558.70 అడుగులు (229.3671 టీఎంసీలు) సాగర్ నుంచి ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,650 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి కుడి, ఎడమ, వరద కాల్వలకు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి ఎలాంటి నీటి విడుదల లేదు.

### 18 నుంచి మూసీ కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదల

మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టులోని 30వేల ఎకరాల్లో వానాకాలం పంటల సాగుకు ఈ నెల 18నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు డీఈ చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18నుంచి నాలుగు విడతలుగా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయడానికి షెడ్యూలు సిద్ధం చేశామన్నారు. మొదటి విడత 25రోజుల పాటు మిగిలిన మూడు విడతలు 15రోజుల చొప్పున కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదల ఉంటుందని వివరించారు. కాల్వలకు విడుదలైన నీటితో కేవలం ఆయకట్టు రైతులు మినుములు, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని సూచించారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మొదటి జోన్‌లో ఉన్న 1687ఎకరాల్లో మాత్రమే వరి సాగుకు అనుమతులు ఉన్నాయన్నారు. ఆయకట్టు భూములకు కాకుండా ఆయకట్టేతర భూములకు కాల్వల నీటిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీఈ విడుదల చేసిన షెడ్యూలు మేరకు నీటి విడుదల తేదీలు ఇలా ఉన్నాయి.

- మొదటి తడి ఈ నెల 18నుంచి ఆగస్టు 12వరకు 25రోజులు... 15రోజుల విరామం
- రెండవ తడి ఆగస్టు 27నుంచి సెప్టెంబర్ 11వరకు 15రోజులు.. 15రోజుల విరామం
- మూడో తడి సెప్టెంబరు 26నుంచి అక్టోబరు 11వరకు 15రోజులు.. 15రోజుల విరామం

నాలుగో తడి అక్టోబరు 26నుంచి 15రోజులు/ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నంత వరకు

దీంతో నీటి విడుదల, విరామం కలిపి మొత్తంగా 115రోజుల పాటు ఆయకట్టుకు కాల్వల ద్వారా నీరు విడుదలకానుంది.

### 18న ఎడమకాల్వకు నీటి విడుదల

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు ఈ నెల 18న నీరు విడుదల చేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో వరి నారు మడులు ఎండవేడిమికి చనిపోతున్నాయన్నారు. ఆయకట్టు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎన్ఎస్పీ అధికారులతో చర్చించి నారుమడులు తడుపుకునేందుకు, భూగర్భ జలాల పెంపునకు వారం నుంచి పది రోజులు పాటు ఎడమకాల్వకు నీటిని విడుదల చేసేందుకు నిర్ణయించిందన్నారు. కాగా మెయిన్ కెనాల్‌పై తడకమళ్ల వద్ద గేట్లకు దిగువన కాల్వ మరమ్మతుల పనులు జరుగుతున్నందున అక్కడి వరకు నీటివిడుదల చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. రైతుల అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన అన్నారు.

## అతి వినియోగం.. నేల నిస్సారం



భువనగిరి రూరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): వ్యవసాయంలో పంటలకు వినియోగించే ఎరువుల మోతాదులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండల వ్యవసాయ అధికారి డి. మల్లేశ్ తెలిపారు. మోతాదుకు మించి ఎరువులు వాడితే పెట్టుబడి ఖర్చు పెరగడమే కాకుండా భూమి నిస్సారంగా మారుతుందని పేర్కొన్నారు. ఎక్కువ ఎరువులు వేస్తే దిగుబడి వస్తుందన్న భావన సరికాదని, యూరియా వాడకం తీరుపై సామాజిక మాధ్యమాల్లో, సమావేశాల ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

### మొక్కలకు ప్రయోజనం

● 46శాతం నత్రజని ఉంటుంది. మొక్కలు ఎదుగుతాయి. పంట పచ్చగా మారుతుంది. ● వరినాటు పిలక చిరుపొట్ట దశలో వేయాలి.

● యూరియా (50కిలోల)కు వేప పిండి (5కిలోలు) తో కలిపి చల్లితే నత్రజని సామర్థ్యం పెరుగుతుంది. చీడ పీడలు ఉండవు.

వాడుక తీరు: పంట కాల వ్యవధిలో 3- 4 దఫాలుగా వేసుకోవాలి. ● తేమ ఉండేలా చూసుకో వాలి. ● యూరియా వాడకం పంటలను బట్టి మారుతుంది. ● పొలంలో నీటిని తీసివేసి బురద పదనులో చల్లి 24-48గంటల తర్వాత నీరు పెట్టాలి. ● మెట్ట పైరుల్లో మొక్క పక్కన వేళ్లతో చిన్న గుంత తీసి యూరియా వేసి మట్టి కప్పాలి.

### ఇలా వృథా అరికట్టవచ్చు

- పెద్ద గుళికల యూరియాతో నత్రజని లభ్యత ఎక్కువ రోజులు ఉంటుంది.
- ఆరుతడి (మెట్ట)పంటల్లో సన్న గుళికలు వేయాలి.
- చదును నేలల్లో తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు వేసుకోవాలి.

### మోతాదు ఎక్కువైతే నష్టాలు

● పంట కాలం పెరుగుతుంది. ● తాలు గింజలు ఎక్కువ ఏర్పడుతాయి. ● పంటకు చీడపీడలు పడుతాయి. ● దిగుబడి తగ్గుతుంది.

### ప్రత్యామ్నాయం

● ప్రస్తుతం ఎరువులకు ఉన్న డిమాండ్‌తో వాటిని అధిగమించడానికి పంటలపై పిచికారీ చేసే ఎరువులు మార్కెట్‌లోకి వచ్చాయి.

● నానో యూరియా డీఏపీ నీటితో కలిపి కాంప్లెక్స్ ఎరువులు, అధిక సాంద్రత కలిగిన నత్రజని ఎరువులు అందుబాటులోకి వచ్చాయి. ● వరిలో పిలకలు వేసే దశలో నానో యూరియా, నానో డీఏపీ, ఫార్ములా -4 కలిపి పిచికారీ చేసుకోవచ్చు. ● చిరు పొట్టదశలో నానోయూరియాతో పిచికారీ చేస్తే తక్కువ ఖర్చు అవుతుంది.

## కాకి పిల్లకు ప్రాణం పోసి..



కోదాడ రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కాలు విరిగిన కాకి పిల్లకు ప్రాణం పోశారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఓ ఇంటివద్ద గల చెట్టుపై కాకి గూడులో ఐదు పిల్లలను పొదిగింది. ఆ చెట్టును కొట్టే సమయంలో గూడులోని కాకి పిల్లలు నేలపై పడ్డాయి. ఈ క్రమంలో ఓ కాకిపిల్ల కాలు విరిగి ఎముక బయటికి వచ్చింది. దీంతో ఆ ఇంటి యజమాని ఉపేందర్ కాకి పిల్లలను చేరదీసి, పాలుపోశాడు. కాలు విరిగిన కాకి పిల్లను వైద్యం కోసం బుధవారం స్థానిక పశువైద్యశాలకు తీసుకువచ్చారు. కాకి పిల్ల కాలును పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో వదిలివేసిన సన్నటి రాడ్స్ తెప్పించి, మత్తుమందులు ఇచ్చి కాకిపిల్లకు శస్త్రచికిత్స చేశారు. ఎముకల్లో రాడ్ వేసి కాలును విజయవంతంగా అతికించారు.

### స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి : బీజేపీ

కట్టంగూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా నాయకుడు గుండాల నాగరాజు కోరారు. కట్టంగూరులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాం గ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు ఐతగోని శివ, బత్తిని నాగరాజు, రమేష్, శ్రవణ్, అశోక్ ఉన్నారు.

### బస్సులు ఆపాలని డిపో అధికారులకు వినతి

నార్కట్‌పల్లి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపలాయపల్లి దేవస్థానం ఆర్చి వద్ద, ఇండస్ట్రియల్ ఏరియాలో బస్సులు ఆపాలని కోరుతూ బీజేపీ యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు యాట చంద్రశేఖర్ నార్కట్‌పల్లి డిపో పర్యవేక్షణాధికారి శ్రీనివాస్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో బస్సులు ఆపకపోవడంతో భక్తులు, ఉద్యోగులు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

## ఒప్పంద ఉపాధ్యాయులకు జీతాలెప్పుడో..?

» ఐదు నెలలుగా ఇబ్బందులు » కుటుంబ పోషణ భారమైందని ఆవేదన

(ఆంధ్రజ్యోతి-కనగల్)

కాంట్రాక్ట్ ప్రాతిపదికన గత ఫిబ్రవరిలో ఎస్‌జీటీ టీచర్లుగా నియమితులైన 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఐదు నెలలుగా జీతాల జాడ లేదు. కోర్టు తీర్పుతో సుదీర్ఘ కాలం తర్వాత వీరికి టీచర్ ఉద్యోగం దక్కింది. విధుల్లో చేరి నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలందక టీచర్ ఉద్యోగం వచ్చిదన్న సంతోషం కాస్తా లేకుండా పోతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 132 మంది అభ్యర్థులు ఎస్‌జీటీ టీచర్లుగా వివి ధ పాఠశాలల్లో గత ఫిబ్రవరి 15వ తేదీన విధుల్లో చేరారు. ఇన్నాళ్లు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించిన వీరికి టీచర్ ఉద్యోగం ఆశా దీప మైంది. కాగా ఉద్యోగంలో చేరిన నాటి నుంచి నేటి వరకు వేతనమన్నది చేతి కందక సదరు ఒప్పంద టీచర్లకు


పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

కుటుంబ పోషణ భార మైంది. అప్పులు చేసి కుటుంబాలను నెట్టు కొస్తున్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వేతనాలందించాలని సంబ ంధిత అధికారులకు తమ గోడును వెలి బుచ్చిన్నప్పటికీ పట్టించుకునే నాథుడు కరువై య్యాడని వాపోతున్నారు.

### కుటుంబ పోషణ భారంగా మారింది



కనగల్ మం డలం తుర్కపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాల ఉద్యోగంలో చేరి ఐదు నెలలు పూర్తయ్యింది. నేటి వరకు వేతన డబ్బులు చేతికి అందలేదు. అప్పు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నాము. ఉన్నతాధికారులు వేతనాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలి.

నేతకాని విజయ్‌కుమార్, కాంట్రాక్ట్ టీచర్

### వేతనాలు చెల్లించాలి



కాంట్రాక్ట్ పద్ధతిలో నియమితులైన ఎస్జీటీకు ప్రభుత్వం ఇటీవల వేతన నిధులను విడుదల చేసింది. జిల్లా స్థాయిలో నెలకొన్న జాప్యం కారణంగా వేతనాలు అందలేదు. అతి త్వరలోనే ఖాతాల్లో వేతన డబ్బులు జమ అవుతాయి

- వేమిరెడ్డి సైదిరెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు

## దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి ● చండూరు ఆర్డీవో కార్యాలయం తనిఖీ

చండూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చండూరు ఆర్డీఓ కార్యాలయాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తులపై విచారణ చేసి వెంటనే జారీ చేయాలన్నారు. భూభారతి కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేటగి రీ వారిగా విభజించి త్వరితగిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, వాటి పురోగతికి తగు సూచనలు చేశారు. భూభారతి చట్టంలో భాగంగా ఫారెస్ట్ భూములకు, ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించి నిజమైన రైతులకు న్యాయం చేసా ్తమన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ప్రభు త్వ కార్యక్రమాల అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.


ఆర్డీవో శ్రీదేవితో మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠి

## అభివృద్ధికి నిధులు విడుదల చేయండి


డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన ఎమ్మెల్యే వేముల, ప్రొఫెసర్ ఖాసీం

నార్కట్‌పల్లి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఓయూ ప్రొఫెసర్ ఖాసీంతో కలిసి భట్టిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నిధులు విడుదలకు భట్టి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## బీసీల రిజర్వేషన్ ఆర్డినెన్స్‌కు అడ్డుపడొద్దు

నార్కట్‌పల్లి,జూలై 16(ఆంధ్రజ్యోతి): బీసీల రాజకీయ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ప్రయత్నానికి ఎవరూ అడ్డుపడొద్దని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రాందేవ్ ఓ ప్రకటనలో కోరారు. బీసీల అభివృద్ధిని కోరే వారెవరైనా ఆటంకాలు కల్పించవద్దని న్యాయవాదులు ఈ అంశంపై ఎవరైనా సంప్రదించినా కేసులు వేయవద్దని వాదించకుండా బీసీలపై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలు కూడా ఐక్యంగా ఉండి రిజర్వేషన్లు 42 శాతం అమలయ్యేందుకు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు.

## కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

● మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

రామగిరి, జూలై 16(ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. కార్మికులు నిత్యం పారిశుధ్య పనుల చేయడం వల్ల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ సానిటేషన్ ఎకో సిస్టమ్ (నమస్తే) డేలో భాగంగా బుధవారం కమిషనర్ సఫాయి మిత్ర కార్మికులకు ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులు, భద్రత పరికరాలు, పీపీఈ కిట్లును అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ సహాయ కమిషనర్ రవీందర్‌రెడ్డి, డీఈ అశోక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి , శ్రీనివాస్, పర్యావరణ ఇంజనీర్ వి.సతీష్ రెడ్డి, ఐటీసీ ఇన్‌చార్జి మనోహర్ తదితరులు ఉన్నారు.


మునిసిపల్ కార్మికులకు కిట్లు అందజేస్తున్న కమిషనర్ అహ్మద్

## గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సైదులు గౌడ్


సైదులు గౌడ్

శాలిగౌరారం, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన దంతూరి సైదులు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న సమక్షంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దంతూరి సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నేలపట్ల శ్రీధర్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా పంతంగి కరుణాకర్ గౌడ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సైదులు గౌడ్ చిట్యాల మండలం వనిపాకలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. సైదులు గౌడ్‌ను పలువురు అభినందించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కేతేపల్లి, జూలై 16(ఆంధ్రజ్యోతి): పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం ఎంపీడీవో బి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం స్పందించి తమకు ఇవ్వాల్సిన మూడు నెలల వేతనాలను విడుదల చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిల సంఘం మండల అధ్యక్షురాలు జబునిసాబేగం, కాసాని లచ్చయ్య, జె.వెంకన్న, రంగమ్మ, విజయ, మంగమ్మ, వసంత ఉన్నారు.

## ఇన్‌చార్జి మంత్రి లక్ష్మణ్‌కుమార్‌కు సన్మానం

చిట్యాలరూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్‌తో కలిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు చేకూరి గణేష్, జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎర్రోళ్ళ భూపాల్, అందుగుల ఆనంద్, మంగి మహేష్, భాషపాక శాంతికుమార్, ఊదరి సైదులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గంగోరిగూడెంలో వానరానికి అంత్యక్రియలు

మునుగోడు రూరల్, జూలై 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగోరిగూడెం గ్రామంలో బుధవారం అనారోగ్యంతో కోతి మృతి చెందింది. దీంతో గ్రామ మాజీసర్పంచ్ పానుగంటి పారిజాతా నర్సింహా గౌడ్ గ్రామ పెద్దలతో చర్చించి సంప్రదాయ పద్ధతులతో పాడే కట్టి డప్పు వాయిద్యాలతో దహన సంస్కారాలు చేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమష్టిగా పోరాడాలి


చిన్నకాపర్తిలో ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేస్తున్న నాయకులు

చిట్యాలరూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం పిలుపునిచ్చారు. మండలంలోని చిన్నకాపర్తి జడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం పలువురు ఉపాధ్యాయులకు సంఘం సభ్యత్వాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ ముందుంటుందని ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలపై సమిష్టిగా పోరాడుతామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలన్నీ ఏకమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే సత్వరం పరిష్కారమవుతాయన్నారు. ప్రధానమైన సమస్యలు పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్‌సీ, జీహెచ్‌ఎం పదోన్నతులు, బదిలీలను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, మండల అధ్యక్షకార్యదర్శులు ఏశమల్ల నాగయ్య, గడగోజు సతీష్, ఉపాధ్యాయులు జానకి, రామలింగయ్య రఘు, చంద్రశేఖర్, రామ్మోహన్, డాక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నల్లగొండ టౌన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) :ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందుంటుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానా రెడ్డి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు బొట్టుగూడ, బాలుర దేవరకొండ రోడ్డు, డైట్ ఉన్నత పాఠశాల, రామగిరి బాలుర ఉన్నత, పానగల్లు ఉన్నత పాఠశాల, మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో సభ్యత్వ నమోదును నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు పోలే వెంకటయ్య, గాదె వెంకట్ రెడ్డి, నామిరెడ్డి వెంకటరెడ్డి, విజయకుమార్‌రెడ్డి మండల, జిల్లా బాధ్యులు బూరుగు లింగయ్య గౌడ్, కడారి కృష్ణ, జల్దీ క్రాంతి కుమార్, రామరాజు వెంకటరమణ ,అంజద్, మునినాయక్ శివ ప్రసాద్, అర్బన్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు తీగల శంకరయ్య, వీరమల్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.


బొట్టుగూడలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టిన ఉపాధ్యాయులు

## సమస్యలు పరిష్కరించాలి


శాలిగౌరారం కేజీబీవీలో సభ్యత్వాన్ని అందజేస్తున్న పాపిరెడ్డి

శాలిగౌరారం, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగుబెల్లి పాపిరెడ్డి అన్నారు. టీపీయూఎస్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ డీఏలు, పీఆర్సీలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్, శాలిగౌరారం, కేతేపల్లి, కట్టంగూరు మండలాల బాధ్యులు అనంతుల వెంకటేశ్వర్లు, వాణి, పాండరి, దాసరి శంకర్, యాదగిరి, కృష్ణ, నాయకులు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి : టీఎన్‌జీవోస్


సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు మురళి

నల్లగొండ టౌన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : సీపీఎస్‌ను రద్దు చేసి వెంటనే ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి డిమాండ్ చేశారు. స్థానిక టీఎన్‌జీవోస్ భవన్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చే విధంగా ముందుకు సాగుతామన్నారు. ప్రధానంగా 51 శాతం ఫిట్‌మెంట్, పీఆర్‌సీ అమలు, సీపీఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్‌కార్డు అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో నిర్వహించనున్న టీఎన్‌జీవోస్ 80 వసంతాల సభకు జిల్లా యూనిట్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగూరు విజయకృష్ణ, కోశాధికారి జయరావు, అసోసియేట్ అధ్యక్షుడు డీఐ రాజు వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు ఏ.లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, గంగపుత్ర సైదులు, మధుసూదనాచారి, రణదీవె, మధు, రాజశేఖర్, ప్రవీణ్, నారాయణస్వామి, నుశ్రత్ అలి, నరేష్ కుమార్, కె. యాదగిరి, జి. లింగయ్య, కె. నిఖిల్ కుమార్, రవీందర్‌రెడ్డి, రాజేష్, రాములు. దశరథ, వేణు, జితేందర్, కత్తుల మనోజ్, ప్రదీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలి : బీఆర్‌ఎస్‌వీ


నల్లగొండలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు

నల్లగొండ టౌన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి) : తిరుమలగిరి సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నల్లగొండలో జరిగిన అభివృద్ధి, బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. జగదీష్ రెడ్డి మీద మొరగడం ఆపి అభివృద్ధి పై శ్రద్ధ పెట్టాలని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంబటి ప్రణీత్, కత్తుల జైచందన్, జెట్టి శివప్రసాద్, ఎన్‌జీ కళాశాల అధక్షుడు బాలాజీ నాయక్, వెంకటేష్, సాయి, రాము, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్‌రెడ్డిని విమర్శించే అర్హత వీరేశానికి లేదు


కట్టంగూరులో విలేకర్లతో మాట్లాడుతున్న ప్రసన్నరాజు

కట్టంగూరు, జూలై 16(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని విమర్శించే అర్హత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఎనలేని కృషి చేశాడన్నారు. జగదీశ్‌రెడ్డి పెట్టిన రాజకీయ భిక్షతోనే రాజకీయాల్లోకి వచ్చిన వేముల వీరేశం మాజీ మంత్రికి సవాల్ విసరడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా వేముల వీరేశం రాజీనామా చేసి నకిరేకల్ నుంచి మళ్లీ పోటీ చేసి గెలవాలని బీఆర్ఎస్ నుంచి తాను బరిలో ఉంటానని దమ్ముంటే నాపై గెలవాలని సవాల్ విసిరారు. సమావేశంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు ఉట్కూరి ఏడుకొండల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, నాయకులు గుండాల మల్లేష్, మేకల రమేష్, శశిపాల్ రెడ్డి ఉన్నారు.

## అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

మర్రిగూడ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రిన్సిపాల్ జ్యోతి, మాల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ నాంపల్లి అధ్యక్షుడు వెనమనేని రవీందర్ రావు మాట్లాడుతూ అదనపు తరగతి గదులు, మూత్రశాలలు లేక ఇబ్బం దులు పడుతున్నామని విద్యార్థినులు ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. దీంతో ఎమ్మెల్యే తన సొంతనిధులు రూ.35 లక్షలు భవన నిర్మాణానికి మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో భీమానాయక్, ఐతగోని వెంకన్న, గోపాల్ రెడ్డి, రాజునాయక్, శ్రీనివాస్ రెడ్డి, కొడాల అల్వాల్ రెడ్డి, మాసశేఖర్, బంగారం మల్లేష్, యాదగిరిరెడ్డి ఉన్నారు.


తరగతుల గదులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

## రెండు తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

నల్లగొండ రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణం, గ్రామీణ ప్రజల సౌకర్యం కోసం రెండు తహసీల్దార్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. 2 లక్షల పైన ఉన్న జనాభాకు ఒక్కటే తాసీల్దార్ కార్యాలయం కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందు ఎదుర్కొల్సి వస్తుందన్నారు. జిల్లాలోని ఇతర మండాలకు చుసుకుంటే 30 వేలకు ఒక తహసీల్దార్ కార్యాలయం ఉంటుందన్నారు. కానీ నల్లగొండ పట్టణానికి చూస్తే మూ డు తహసీల్దార్ కార్యాలయాలు ఒకటి గ్రామీణ ప్రాంతానికి, రెండోది పట్టణానికి ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యాలయం ఏర్పాటు కోసం దశల వారీగా పోరాటాలు చేస్తామన్నారు. ఇందులో కలెక్టరేకి వినతి పత్రం, సంతకాల సేకరణ, నిరహర దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, నలుపరాజు సైదులు, పోలే సత్యనారాయణ, అంజయ్య, రవీందర్ పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

మునుగోడు రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి సూచించారు. మండలంలోని కల్వలపల్లి గ్రా మంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు, వాటి వివరాలు కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ వో మాదగోని నరసింహ, గట్టుపల్లి నర్సిరెడ్డి, నరసింహచారి, మల్లేష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం : ప్రతి రైతు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని శాలిగౌరారం ఏవో సౌమ్యశృతి కోరారు. రైతు రిజిస్ట్రేషన్ చేసుకొని యె డల పీఎం కిసాన్ యోజన డబ్బులు ఖాతాలో పడవన్నారు. ప్రతి రైతు శాలిగౌరారంలోని తమ కార్యాలయం రైతు వేదికకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ వచ్చే ఫోన్‌ను తీసుకొని రావాలని ఆమె కోరారు.


## లతీఫ్ సాహెబ్ గుట్టకు మహర్దశ

(5వ పేజీ తరువాయి)

ఇక్కడ ముతావలీలకు కేటాయించిన 26 ఎకరాల స్థలంలో మజీద్, షాదీఖానా నిర్మించాలని మతపెద్దలు కోరగా, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేసే విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్థానిక నాయకులు వారికి హామీ ఇచ్చారు. పాతికేళ్లుగా ఘాట్‌రోడ్ల కోసం ప్రతిపాదనలు ఉన్నాయని, వాటిని నెరవేర్చే క్రమంలో తెరమీదకు వచ్చిన అపోహలను తొలగించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఇరువర్గాల మతపెద్దలతో సమావేశం నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

**బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డుకు ఆటంకాలు తొలగించేలా..**

హౌసింగ్ బోర్డు వైపు నుంచి సుమారు 600 మీటర్ల పొడవున బ్రహ్మంగారి గుట్టపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణానికి... ఆర్‌అండ్‌బీశాఖ నిధులు మంజూరు చేసింది. ఈ ఘాట్ రోడ్డు నిర్మిస్తే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, కనకదుర్గ ఆలయం, వేదపీఠం, రామాలయం, దత్తపీఠం, తదితర ఆలయాలకు రవాణా సదుపాయం మెరుగవుతుంది. అయితే ఈ ఘాట్ రోడ్డు ప్రతిపాదించిన స్థలం వక్ఫ్‌బోర్డుకు చెందినది కావడంతో ఇక్కడ అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఉన్నతాధికారులు జరిపిన సమావేశంలో ప్రధానంగా ఘాట్ రోడ్డు వస్తే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు జరిగే అవకాశముందనే సందేహాన్ని ముస్లిం పెద్దలు వ్యక్తం చేశారు. అయితే ఆక్రమణలను నిరోధించడానికి వీలుగా ఘాట్ రోడ్డు ప్రారంభం నుంచి ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన సుమారు 1.50ఎకరాల భూమికి సమానమైన భూమి, లేదా సరైన ధరతో పరిహారం ఇవ్వాలని ముస్లిం పెద్దలు కోరగా, అందుకు ప్రభుత్వం అంగీకరించింది.



**ప్రాజెక్టుల నీటిమట్టం**

| ప్రాజెక్టు | పూర్తిస్థాయి | ప్రస్తుతం | ఇన్‌ఫ్లో | అవుట్‌ఫ్లో |
|---|---|---|---|---|
| | నీటి మట్టం (అడుగులు) | | (క్యూసెక్కులు) | |
| సాగర్ (టీఎంసీలు) | 590 (312.0450) | 558.70 (229.3671) | 65,900 | 1,650 |
| మూసీ (టీఎంసీలు) | 645 (4.46) | 641.39 (3.54) | - | 139.84 |
| పులిచింతల (టీఎంసీలు) | 175 (45.77) | 153.017 (18.2313) | - | 5,000 |

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



# ఘాట్ రోడ్లతో లతీఫ్ సాహెబ్ గుట్టకు మహర్దశ

నల్లగొండ పట్టణ నడిబొడ్డున ఉన్న లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టలను పర్యాటక, చారిత్రక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా రెండు గుట్టలకు వేర్వేరుగా ఘాట్‌రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఆర్‌అండ్‌బీశాఖ నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిధులు మంజూరు చేయించగా, టెండర్లు ఖరారు చేసిన అధికారులు పనులు ప్రారంభించారు. ఇక్కడ ఘాట్‌రోడ్డు నిర్మించాలని, తద్వారా సులువుగా గుట్టపైకి వెళ్లేందుకు వీలవుతుందని, ప్రతీ ఉర్సు సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలను స్థానికులు డిమాండ్ చేస్తున్న క్రమంలో ఈ ఏడాది నిధులు మంజూరయ్యాయి.

\- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

» పర్యాటక, చారిత్రక ప్రాంతంగా వృద్ధి చెందుతుందనే ఆకాంక్ష » ఘాట్‌రోడ్ల కోసం పాతికేళ్లుగా డిమాండ్లు » ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి » వక్ఫ్‌బోర్డు అనుమతుల కోసం ఆర్‌అండ్‌బీ వెయిటింగ్ » వక్ఫ్‌భూములకూ రక్షణ కల్పిస్తామంటోన్న అధికారులు

మునుగోడు రోడ్డు నుంచి లతీఫ్ సాహెబ్‌గుట్టపైకి రూ.105కోట్లతో ఘాట్‌రోడ్డు, హౌసింగ్‌బోర్డు వైపు నుంచి బ్రహ్మంగారి గుట్టపైకి రూ.35కోట్లతో మరో ఘాట్‌రోడ్డుకు నిధులు మంజూరవగా, పనులు ప్రారంభించే క్రమంలో అభ్యంతరాలు రావడంతో నిలిచాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దాలని, సుమారు 25ఏళ్ల డిమాండ్ నెరవేరే సందర్భంలో పనులను అడ్డుకోవద్దని, పట్టణ నడిబొడ్డున గుట్టలను, ప్రార్థనా మందిరాలను చారిత్రక, పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే అవకాశాన్ని జారవిడిస్తే నష్టపోవాల్సి వస్తుందని, దీన్ని సానుకూలంగా పరిష్కరించి ఘాట్‌రోడ్ల నిర్మాణాలను యథావిధిగా కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

**పర్యాటక వృద్ధికి, ఉపాధికి అవకాశం**

స్థానికులు సుమారు పాతికేళ్లుగా కోరుతున్న ప్రకారం లతీఫ్ సాహెబ్ గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి ఆర్‌అండ్‌బీశాఖ రూ.105కోట్లు కేటాయించింది. మునుగోడు రోడ్డు నుంచి గుట్టపైకి 3.75కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించాలని డిజైన్లు నిర్ణయించి టెండర్లు సైతం ఖరారు చేశారు. ఈపనులను చేపట్టేందుకు నిర్మాణ సంస్థ సన్నద్ధమవుతున్న క్రమంలో రోడ్డు నిర్మాణంపై అభ్యంతరాలు రావడంతో పనులకు తాత్కాలికంగా బ్రేక్‌పడింది. గుట్టపైకి ఘాట్‌రోడ్డును ముందు వైపు నుంచి నిర్మించడం సాంకేతికంగా వీలుకాదని, అందువల్లే ఆర్‌అండ్‌బీశాఖ వెనక వైపు నుంచి డిజైన్ రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక్కడ ఘాట్‌రోడ్డు నిర్మించడం వరకే ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉంటుందని, నిర్మాణం పూర్తయ్యాక రోడ్డు నిర్వహణ లతీఫ్ సాహెబ్ దర్గాను పర్యవేక్షించే వక్ఫ్‌బోర్డు పరిధిలోకి వెళ్తుందని ఆర్‌అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. రోడ్డు నిర్మించాక యాదగిరిగుట్ట, చెర్వుగట్టులో ఆయా దేవస్థానాలకు అప్పగించిన మాదిరిగానే ఇక్కడ కూడా లతీఫ్ సాహెబ్ దర్గా పరిధిలోకే వెళ్తుందని స్పష్టం చేస్తున్నారు. ఘాట్‌రోడ్డు నిర్మించి టోల్‌గేట్ ఏర్పాటు మొదలు దుకాణాల ఏర్పాటు వరకు సుమారు 200 మందికి ఉపాధి కలుగుతుందని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా గుట్టపైకి రోడ్డు వేస్తే రవాణా సులభమవడంతో దర్గాకి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని, ఆహ్లాదరకర వాతావరణం ఉండడంతో పర్యాటకుల తాకిడి కూడా ఉంటుందని, తద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొంటున్నారు. అదేవిధంగా గతంలో

\- మిగతా 8వ పేజీలో...

**నిర్మాణ అనుమతుల కోసం వక్ఫ్ బోర్డుకు లేఖ రాశాం**

ఎల్ఎస్‌గుట్ట, బ్రహ్మంగారి గుట్టలపైకి రెండు ఘాట్ రోడ్లకు టెండర్లు ఖరారయ్యాయి. వక్ఫ్ స్థలమనే అభ్యంతరాలతో అనుమతి కోసం లేఖ రాశాం. వక్ఫ్ అధికారులు భూసేకరణ చేసి పనులు చేయాలని సూచించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. అనుమతుల కోసం ఉన్నతస్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. లతీఫ్ సాహెబ్ గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఈ ఘాట్‌రోడ్ల ప్రతిపాదనను ఆర్‌అండ్‌బీశాఖ చేపట్టింది. సమస్యలకు త్వరలో సానుకూల పరిష్కారం లభించి పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నాం.

\- యాకూబ్, ఆర్‌అండ్‌బీ ఈఈ



పరిషత్ ఎన్నికలకు...

| జిల్లా | జడ్పీటీసీ / ఎంపీపీలు | ఎంపీటీసీ స్థానాలు |
|---|---|---|
| నల్లగొండ | 33 | 353 |
| సూర్యాపేట | 23 | 235 |
| యాదాద్రి | 17 | 178 |
| మొత్తం | 73 | 766 |

# తొలి అడుగు

» ప్రాదేశిక నియోజకవర్గాల సంఖ్య ఖరారు » ఉమ్మడి జిల్లాలో 73 జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు » ఎంపీటీసీ స్థానాలు 766

నల్లగొండ,జూలై 16 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తొలి అడుగు పడింది. రాష్ట్రంలో జిల్లా పరిషత్ అధ్యక్ష,మండల పరిషత్ అధ్యక్ష పదవులతో పాటు, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల సంఖ్యను రాష్ట్రప్రభుత్వం ఖరారు చేసింది. ఈమేరకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ బుధవారం వివరాలు వెల్లడించింది. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లా పరిషత్ అధ్యక్ష పదవులతో పాటు 73 జడ్పీటీసీ స్థానాలు, మరో 73 ఎంపీపీ పదవులను ఖరారు చేసింది. మొత్తం 766 ఎంపీటీసీ స్థానాలను ప్రకటించింది. ప్రతి రెవెన్యూ మండలాన్ని ఒక జడ్పీటీసీ (జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం) స్థానంగా పరిగణించగా, ప్రతీ మండలానికి ఒక మండల పరిషత్ అధ్యక్ష పదవిని ఖరారు చేస్తూ ప్రకటించింది. ప్రతీ మండల పరిషత్‌కు కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన చేసింది.

## దేవరకొండలో ఫోన్ ట్యాపింగ్ కలకలం

దేవరకొండ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేవరకొండలో చర్చనీయాంశమైంది. చందంపేట మండల పీఏసీఎస్ ఛైర్మన్, పీసీసీ సభ్యుడు జాల నర్సింహారెడ్డి ఫోన్‌ట్యాపింగ్ అయిందని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నుంచి సమాచారం అందటంతో ఆయన ఈ నెల 15న విచారణకు నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. 2022 సంవత్సరం నుంచి తన కదలికలను 2022నుంచి ఫోన్ ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని తేలినట్లు చెప్పారు. ఇందుకు బాధ్యులపై వారిపై చర్య తీసుకోవాలని అధికారులను కోరినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో సిట్ అధికారులు వివరిస్తారని తెలిపారు. నర్సింహారెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేశారనే విషయమై దేవరకొండ నియోజకవర్గంలో చర్చ కొనసాగుతోంది.

## రేపటి నుంచి మూసీ నీటివిడుదల

» నాలుగు విడతల్లో ఆయకట్టుకు సాగునీరు
» 18న సాగర్ ఎడమకాల్వకు నీటి విడుదల
» ఎమ్మెల్యే బీఎల్ఆర్ వెల్లడి

7

## జగదీశ్‌రెడ్డిపై విమర్శలు సమంజసం కాదు



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్, చిత్రంలో భూపాల్‌రెడ్డి, బండా నరేందర్‌రెడ్డి

**సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతల ధ్వజం**

నల్లగొండ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): తుంగతుర్తిలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ, రేషన్ కార్డుల పంపిణీ అనేది కొత్తగా చేపట్టినట్లు ప్రత్యేక సభ పెట్టి రాజకీయ విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాంగ్రెస్ 19 నెలల పాలనలో ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రభుత్వ కార్యక్రమంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. బీసీల రిజర్వేషన్‌పై తీసుకవచ్చిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభిస్తుందన్నా నమ్మకం లేదని గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ రాష్ట్రాలల్లో గవర్నర్లు తిరస్కరించిన విషయం గుర్తు చేశారు. మంత్రులు జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయకుండా గాలి మోటారులలో తిరుగుతున్నానని ఎద్దేవా చేశారు. సమావేశంలో నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నిరంజన్ వలీ, మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, రేగట్టె మలికార్జున్ రెడ్డి, చీర పంకజ్ యాదవ్, నలగాటి ప్రసన్నరాజు, బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి, కొండూరు సత్యనారాయణ, సింగం రాంమోహన్, జమాల్ ఖాద్రీ, అయితగోని యాదయ్య, వంగాల సహదేవ్ రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సిబ్బంది నిర్లక్ష్యంతోనే అస్వస్థత



విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

**సిబ్బంది పని తీరుపై డీఈవో ఆగ్రహం**

మర్రిగూడ, జూలై 16 (ఆంధ్రజ్యోతి): మెనూ పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థినులు అస్వస్థత గురైనట్లు డీఈవో భిక్షపతి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థినుల వసతి గృహాన్ని బుధవారం ఉదయం ఆయన తనిఖీ చేశారు. వండిన వంటలు, విద్యార్థుల తింటున్న భోజనాన్ని పరిశీలించారు. అంతకు ముందు విద్యార్థులతో మాట్లాడి అస్వస్థతకు గురైన వారి వివరాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉదయం భోజనంలో పచ్చడి వేసుకొని తింటున్నారని దీంతో కడుపు నొప్పికి గురై అస్వస్థతకు లోనవుతున్నారన్నారు. రాత్రి వేళలో సిబ్బంది హాస్టల్ వసతి గృహంలో ఎందుకు ఉండటంలేదని ప్రశ్నించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు కారణాలపై విచారణ చేపట్టినట్లు నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు ఆయన తెలిపారు. వారి వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేష్‌గౌడ్ ఎంఈవో బిట్టు శ్రీనివాస్, ఏఎస్‌వో జ్యోతి, ఉన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో నికర ఆదాయం

**ఉద్యానశాఖ జేడీ బాబు**



ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన అధికారులు

మునుగోడు రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుతో రైతులు నికర ఆదాయం పొందవచ్చని ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి.బాబు పేర్కొన్నారు. బుధవారం మునుగోడు మండలం, కల్వలపల్లి గ్రామంలో రైతు పగిళ్ల లింగస్వామి వ్యవసాయ భూమిలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్‌ను ఆయన ప్రారంభించి అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతీ రైతుకు కేవలం రూ.20 లకే ఆయిల్‌పామ్ మొక్కలను ఇస్తోందన్నారు. ఏటా ఎకరాకు రూ.4200 సబ్సిడీ, డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం, బీసీ, చిన్నకారు రైతులకు 90శాతం, ఓసీలకు 80శాతం రాయితీపై ఇస్తోందన్నారు. ఉద్యాన శాఖ అధికారి పిన్నపర్తి అనంతరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 6,500 ఎకరాలు కాగా, ఇప్పటికే 6,100 ఎకరాలకు రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అదేవిధంగా ఇప్పటికే జిల్లాలో ఆయిల్‌పామ్ దిగుబడి వస్తున్న రైతులు చాలా మంది ఉన్నారన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులు ఏటా సుమారు రూ.1.50లక్షల నుంచి రూ.2.50లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యానశాఖ అధికారి రావుల విద్యాసాగర్, మండలం వ్యవసాయాధికారి పద్మజ, పతంజలి కంపెనీ జిల్లా మేనేజర్ డాక్టర్ కూనిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, ఏఈవో నరసింహ, పాలకూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**ఆయిల్‌పామ్ పంటను కొనుగోలు చేయనున్న పతంజలి సంస్థ..**

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ): జిల్లాలో ఆయిల్ పామ్ పంటను పతంజలి సంస్థ కొనుగోలు చేసేలా బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి సమక్షంలో కంపెనీ నిర్వాహకులు, రైతుల మధ్య అంగీకారం కుదిరింది.

ఇక నుంచి పంట ఉత్పత్తులను కచ్చితంగా పతంజలి కంపెనీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రైతుల కూడా అదే కంపెనీకి విక్రయించాల్సి ఉంటుంది. కార్యక్రమంలో డీఎస్‌హెచ్‌వో అనంతరెడ్డి, హార్టికల్చర్ జేడీ బాబు, కంపెనీ జిల్లా మేనేజర్ మధుసూదన్‌రెడ్డితో పాటు నర్సింహారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వారంలో రెండు రోజులు 'ప్రజావాణి'

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, జూలై 16 (ఆంధ్రజ్యోతి):ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారంలో రెండు రోజులు 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నిశాఖల అధికారులతో కలిసి ప్రతీ బుధ, శని వారం మునిసిపాలిటీలో 'ప్రజావాణి' నిర్వహిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుకను అందించేందుకు పట్టణంలోని బైపాస్ రోడ్డులో సాండ్ బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో 15 రోజులపాటు పారిశుధ్య పనులు నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు పాత కార్డుల్లో చేర్పులకు అవకాశం ఇచ్చామన్నారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మాట్లాడుతూ, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో 18వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణం మీదుగా వెళ్తున్న కోదాడ-జడ్చర్ల జాతీయ పనుల్లో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి పరిహారం అందజేస్తామన్నారు. మలి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి దివ్యాంగుల నుంచి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. డీఎస్పీ రాజశేఖరరాజు మాట్లాడుతూ, గంజాయి విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ గుణవేణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భూసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



అచ్చంపేటపట్టిలో భూసర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో

చందంపేట, జూలై 16 (ఆంధ్రజ్యోతి): తప్పులు పునరావృత్తంకాకుండా భూసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం చందంపేట మండలం అచ్చంపేటపట్టి సర్వేనెంబర్ 50లో జరుగుతున్న సర్వేను ఆయన తనిఖీచేశారు. పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూభారతి చట్టంలో భాగంగా అటవీ, ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించి నిజమైన రైతులకు న్యాయం చేస్తామన్నారు. అందులో భాగంగా బొల్లారంపట్టి, అచ్చంపేటపట్టి గ్రామాల్లో 12 మంది సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రైతులు అధికారులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీధర్‌బాబు, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

నల్లగొండ రూరల్, జూలై 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రెండున్నర ఏళ్లలో ఎస్ఎల్‌బీసీ పూర్తిచేస్తామని చెప్పి పదేళ్ల పాలనలో జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించి పూర్తిచేయలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన కాల వ్యవధిని ప్రకటించి సరిపడా నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసి నీటిని తరలించుకుపోయే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. మునుగోడు ప్రాంతంలోని కిష్టాపురం, గట్టుప్పల, చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రాంతాల్లో ఫార్మా కంపెనీలు నెలకొల్పేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని, వాటిని వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే చౌటుప్పల్‌లోని కెమికల్ కంపెనీ ద్వారా వెలువడే కాలుష్యంతో ఆ ప్రాంతం ప్రజలు తీవ్ర అనారోగ్యాల గురవుతున్నారని అన్నారు. ప్రస్తుతం రైతులు ఆయిల్‌పామ్ సాగుకు మక్కువ చూపుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని, ఎస్సీ వర్గీకరణ చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్‌ను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా మహాసభలు దేవరకొండ పట్టణంలో విజవంతంగా ముగిశాయని అన్నారు. జిల్లా కమిటీలో మొత్తం 45 మందిని కౌన్సిల్ సభ్యులుగా, 13 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, గురిజ రామచంద్రం, వెంకటేశ్వర్లు, బొల్లురి నర్సింహ, ఎన్.రామలింగయ్య, కెఎస్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కమిటీ ఇదే:** జిల్లా కార్యదర్శిగా నెల్లికంటి సత్యాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, సహాయ కార్యదర్శులుగా పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, గురిజ రామచంద్రం, తిర్పారి వెంకటేశ్వర్లు, పబ్బు వీరాస్వామి, బొల్లురి నర్సింహ, నలుపరాజు రామలింగయ్య, రాగిపని అంజాచారి, బంటు వెంకటేశ్వర్లు, తూం బుచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

**ఎమ్మెల్సీ శంకర్‌నాయక్**

అడవిదేవులపల్లి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి ప్రజాపాలన దరఖాస్తులను, రెవెన్యూ సదస్సులో ప్రజలు, రైతులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేయాలని అధికారులకు సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రాగ్యానాయక్, డీటీ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ***
మిర్యాలగూడ
నాగార్జునసాగర్, దేవరకొండ
8 www.andhrajyothy.com ● గురువారం 17 జూలై 2025

## స్వీపర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

పెద్దవూర, జూలై 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీలో ఒక స్వీపర్ పోస్టు ఖాళీగా ఉందని, కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేస్తున్నందున ఆసక్తిగల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో తరి రాము మంగళవారం తెలిపారు. పెద్దవూర మండలానికి చెందిన వారై 18 నుంచి 45 ఏళ్ల వయస్సుగల మహిళలు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్‌కార్డు, 7వ తరగతి పాస్ మెమో, బయోడేటా ఫారం పూర్తి చేసి కేజీబీవీ పాఠశాలలో ఈ నెల 19లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## నిడమనూరు ఎంపీవోగా సైదులు

నిడమనూరు, జూలై 16 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు మండల పంచాయతీ అధికారి(ఎంపీవో)గా మండలంలోని బంటువారిగూడెం పంచాయతీ కార్యదర్శి ఆలకుంట్ల సైదులు నియమితులయ్యారు. గతంలో ఇక్కడ ఎంపీవోగా పని చేసిన కేదార్‌నాథ్ డిప్యుటేషన్‌పై దామరచర్ల మండలానికి బదిలీ కావడంతో ఆయనను బుధవారం రిలీవ్ చేశారు. దీంతో ఆయన స్థానంలో ఎంపీవోగా సైదులును నియమించడంతో ఆయన బాధ్యతలు తీసుకున్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

● దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్


మహిళలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిర మహిళాశక్తి సంబురాల్లో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో 4,237 మహిళా సంఘాలకు రూ.3.89కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వడ్డీలేని రుణాల చెక్కులు, ప్రమాదబీమా చెక్కులను మహిళలకు అందజేశారు. మహిళల సాధికారత, పేదలకు న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల పేరుమీదనే రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆర్డీవో రమణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే తనిఖీ చేశారు. కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో డానియెల్, అధికారులు పాల్గొన్నారు.

**అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి**

నేరేడుగొమ్ము, జూలై 16(ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆర్టీసీ అధికారులను కోరారు. బుధవారం దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీ, కంభాలపల్లికి నూతనంగా బస్సును ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండ డిపో నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు బయలుదేరి కొత్తపల్లి, పెద్దమునిగల్, వైజాగ్‌కాలనీ, కాచరాజుపల్లి మీదుగా కంభాలపల్లికి చేరుకుంటుందన్నారు. కంభాలపల్లి నుంచి 5 గంటలకు బయలుదేరి దేవరకొండ చేరుకొని దేవరకొండ మీదుగా హైదరాబాద్‌కు వెళతుందన్నారు. కార్యక్రమంలో దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులుగౌడ్, నాయకులు ఆలంపల్లి నర్సింహ, పున్న వెంకటేష్, యూనుస్, లోకసాని కృష్ణ, గడ్డం వెంకటయ్య, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, యాదయ్య పాల్గొన్నారు.

**సాగు, తాగునీరు అందిస్తాం**

డిండి, జూలై 16(ఆంధ్రజ్యోతి): రానున్న మూడేళ్లలో డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి దేవరకొండ నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తవక్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిండి ఎత్తిపోతల పనులకు మూడు ప్యాకేజీలకు ఇప్పటికే టెండర్లు పూర్తయినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లోని మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల నీటి ద్వారా డిండి ప్రాజెక్టును నింపేందుకు సంబంధితశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సంప్రదించనున్నట్లు తెలిపారు. తవక్లాపూర్‌లోని పెద్దమ్మకాలనీలో నివాస గృహాలపై ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్‌వైర్లను తొలగించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంట దేవరకొండ మార్కెట్‌కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగార్జునరెడ్డి, తహసీల్దార్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో వెంకన్న, డీఎల్‌పీవో శంకర్‌నాయక్, పంచాయతీరాజ్ ఏఈ విజయ్‌కుమార్, ప్రత్యేక అధికారులు డాక్టర్ వెంకటేష్, సైదానాయక్, రేణుక పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుల నియామకం


ఉదయ్‌కుమార్

దామరచర్ల, జూలై 16(ఆంధ్రజ్యోతి): సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా మండలానికి చెందిన పోలేపల్లి ఉదయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవరకొండలో నిర్వహించిన పార్టీ జిల్లా 23వ మహాసభలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నా నియామకానికి కృషి చేసిన పార్టీ జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండలవ్యాప్తంగా అసైన్డ్, పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు ప్రభుత్వం వెంటనే పట్టా పాస్ బుక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.


యాదగిరి

వేములపల్లి: మండలకేంద్రానికి చెందిన సీపీఐ నాయకుడు జిల్లా యాదగిరి సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైనట్లు తెలిపారు. దేవరకొండలో నిర్వహించిన 23వ జిల్లా మహాసభలో ఆయన ఎన్నికను ఏకగ్రీవమైనట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


బుచ్చిరెడ్డి

డిండి: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రామంతపూర్ గ్రామానికి చెందిన తూము బుచ్చిరెడ్డిని ఎన్నుకున్నారు. దేవరకొండలోని సాయిరమ్మ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన జిల్లా 23వ మహాసభలో ఈమేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించేందుకు కార్యకర్తలను సమయత్తం చేస్తాన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారునికి సన్మానం


క్రీడాకారుడిని సన్మానిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు

హాలియా, జూలై 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు సూరి వెంకటేష్‌ను హాలియాలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు చెందిన సూరి వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు పలుమార్లు ప్రాతినిధ్యం వహించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని, ఉస్మానియా యూనివర్సిటీ జట్టుకు పలుమార్లు ప్రాతినిధ్యం వహించి, ఆలిండియాలో మెడల్స్ సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ వెంకట్‌రాంరెడ్డి, జాతీయ కబడ్డీ క్రీడాకారులు ఏడుకొండలు, వ్యాయామ ఉపాధ్యాయులు యడవల్లి రాంబాబు, నరేష్, చంద్రశేఖర్, రాము, రమేష్, అనిల్, చంద్రశేఖర్, మంగ్యానాయక్, రవి పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి తహసీల్దార్‌గా సరోజపావని


బాధ్యతలు స్వీకరిస్తున్న సరోజ పావని

మాడ్గులపల్లి, జూలై 16(ఆంధ్రజ్యోతి): నూతన తహసీల్దార్‌గా ఎస్.సరోజపావని మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సురేష్ మిర్యాలగూడ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లగా నల్లగొండ కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సరోజపావని మాడ్గులపల్లి తహసీల్దార్‌గా బదిలీపై వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

## వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలి

మాడ్గులపల్లి, జూలై 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆగా మోత్కూరు గ్రామంలో ఉన్న సుమారు 88 ఎకరాల వక్ఫ్‌బోర్డు భూమి(ఇనామ్) కాపాడాలని గ్రామానికి చెందిన కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ భూమి ద్వారా ఆదాయాన్ని కేవలం మసీద్ నిర్వహణ, కమ్యూనిటీకోసం మాత్రమే వినియోగించుకోవాలనే నిబంధన ఉన్నప్పటికీ గ్రామానికి చెందిన కొందరు ఆ భూమిని విక్రయించి ప్లాట్లు చేస్తున్నారని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇనామ్ భూమి ఎంత ఉందన్న విషయాన్ని సమగ్రంగా సర్వేచేసి హద్దులు నిర్ణయించి కాపాడాలని కోరారు.

### ఘాట్ రోడ్లతో
## లతీఫ్ సాహెబ్ గుట్టకు మహర్దశ


మునుగోడు రోడ్డునుంచి లతీఫ్‌సాహెబ్ గుట్టపైకి ఘాట్‌రోడ్డు వేసేందుకు చదును చేసిన నిర్వాహకులు

(5వ పేజీ తరువాయి)

ఇక్కడ ముతావలీలకు కేటాయించిన 26 ఎకరాల స్థలంలో మజీద్, షాదీఖానా నిర్మించాలని మతపెద్దలు కోరగా, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేసే విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్థానిక నాయకులు వారికి హామీ ఇచ్చారు. పాతికేళ్లుగా ఘాట్‌రోడ్ల కోసం ప్రతిపాదనలు ఉన్నాయని, వాటిని నెరవేర్చే క్రమంలో తెరమీదకు వచ్చిన అపోహలను తొలగించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఇరువర్గాల మతపెద్దలతో సమావేశం నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

**బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డుకు ఆటంకాలు తొలగించేలా..**

హౌసింగ్ బోర్డు వైపు నుంచి సుమారు 600 మీటర్ల పొడవున బ్రహ్మంగారి గుట్టపైకి మరో ఘాట్‌రోడ్డు నిర్మాణానికి.. ఆర్‌అండ్‌బీశాఖ నిధులు మంజూరు చేసింది. ఈ ఘాట్‌రోడ్డు నిర్మిస్తే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, కనకదుర్గ ఆలయం, వేదపీఠం, రామాలయం, దత్తపీఠం, తదితర ఆలయాలకు రవాణా సదుపాయం మెరుగవుతుంది. అయితే ఈ ఘాట్ రోడ్డు ప్రతిపాదించిన స్థలం వక్ఫ్‌బోర్డుకు చెందినది కావడంతో ఇక్కడ అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఉన్నతాధికారులు జరిపిన సమావేశంలో ప్రధానంగా ఘాట్ రోడ్డు వస్తే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు జరిగే అవకాశముందనే సందేహాన్ని ముస్లిం పెద్దలు వ్యక్తం చేశారు. అయితే ఆక్రమణలను నిరోధించడానికి వీలుగా ఘాట్ రోడ్డు ప్రారంభం నుంచి ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన సుమారు 1.50ఎకరాల భూమికి సమానమైన భూమి, లేదా సరైన ధరతో పరిహారం ఇవ్వాలని ముస్లిం పెద్దలు కోరగా, అందుకు ప్రభుత్వం అంగీకరించింది.

# సాండ్ బజార్‌కు ముమ్మర ఏర్పాట్లు

● ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఊరట ● సబ్‌కలెక్టర్, ఎమ్మెల్యే సూచనలు

**: మిర్యాలగూడ పరిధిలోని ప్రజల ఇళ్ల నిర్మాణ అవసరాలకోసం ఇసుక (సాండ్) బజార్ ఏర్పాటుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న ఇసుక కొరత తీర్చడానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌లు సాండ్ బజార్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.**
(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)


ఇసుక డంపింగ్ యార్డ్ కోసం ట్రాక్టర్‌తో భూమిని చదును చేస్తున్న నిర్వాహకులు

ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించేందుకు ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్లులేని పేదలకు ఇళ్లు మంజూరు చేస్తోంది. ఇందుకు లబ్ధిదారులకు రూ.5లక్షలను నిర్మాణాన్ని బట్టి దశల వారీగా ఖాతల్లో జమచేసే విధంగా పథకాన్ని అమలుచేస్తోంది. ఈ పథకంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని పేదలకు తొలుత 3500, వితంతు, వికలాంగులకు 1500, నెలకు వెయ్యి చొప్పున రెండు నెలల్లో మరో రెండు వేల ఇళ్లు కలిపి మొత్తంగా 7000 ఇళ్లు మంజూరయ్యాయి. అబ్ధిదారులు ఇళ్లు నిర్మించేందుకు ప్రధానంగా కావాల్సిన ఇసుక ఆన్‌లైన్ బుకింగ్‌లు దొరక్క, సకాలంలో రాక ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతుందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తేగా సబ్‌కలెక్టర్‌తో చర్చించి మిర్యాలగూడ పట్టణంలో చింతపల్లి ఇందిరమ్మ కాలనీ క్రాస్‌రోడ్ వద్ద బైపాస్‌ను ఆనుకుని ఉన్న నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇసుక డంప్‌ను ఏర్పాటు చేసి విక్రయించాలని నిర్ణయించారు. ఈ మేరకు గత మూడు రోజుల నుంచి డిప్యూటీ తహసీల్దార్ పర్యవేక్షణలో భూమిని చదును చేసి ఇసుక రవాణాకు ఏర్పాట్లు చేశారు. ఇసుక రీచ్‌ల ద్వారా డంపింగ్ యార్డ్‌కు ఇసుకను రవాణా చేసి లబ్ధిదారులకు కావల్సిన మేర విక్రయిస్తారు. దీనివల్ల నిరంతరం ఇసుక అందుబాటులో ఉండేలా చూసి ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చేసేవిధంగా కృషి చేస్తున్నారు. ఇసుక రవాణా ఖర్చు, కూలీల వేతనం కలిపి టన్నుల పద్ధతిన ఇసుకకు ధర నిర్ణయించే అవకాశం ఉంది. దీనివల్ల ఇసుక అక్రమార్కులను కట్టడి చేయడమే కాకుండా డిమాండ్‌ను బట్టి పేదల వద్ద అధికంగా వసూలు చేయకుండా చూడవచ్చునని అధికారులు అంటున్నారు. సాండ్ బజార్‌తో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని అభిప్రాయపడుతున్నారు.

## రాజకీయాలకతీతంగా బీసీలంతా ఏకం కావాలి

మిర్యాలగూడ టౌన్, జూలై 16(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకతీతంగా బీసీలంతా ఏకం కావాలని, స్థానిక 42శాతం రిజర్వేషన్లు అమలు చేయించుకోవాలని బీసీ సంక్షేమ సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా పెరుగుతుండగా రిజర్వేషన్ల సవరణ జరగక అన్యాయానికి గురవుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయించాల్సిన బాధ్యత బీసీ రాజకీయనాయకులపై ఉందన్నారు. ఇక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని బీసీలందరిపై జరిగినట్లు భావించాల్సిన అవసరముందన్నారు. జాగృతి కార్యకర్తలు మల్లన్న, ఛానల్‌పై విరుచుకుపడటం అమానుషమన్నారు. ఉనికి కోసమే ఎమ్మెల్సీ కవిత పడరాని పాట్లు పడుతుందని ఎద్దేవాచేశారు. అకారణంగా దౌర్జన్యాలకు పాల్పడితే బీసీలు ఊరుకోబోరని హెచ్చరించారు. సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మట్ట రాజుయాదవ్, రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, సతీష్‌గౌడ్, దిలీప్‌కుమార్, శ్రీరామ్‌గౌడ్, బోడ ప్రవీణ్, సంతోష్, అక్షయ్, శ్రవణ్, శ్రీను, రమేష్, దేశి పాల్గొన్నారు.

● బీసీ రిజర్వేషన్ బిల్లును తక్షణమే షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ్, బీసీ ఐక్య పోరాట సమితి రాష్ట్ర నాయకుడు చేగొండి మురళీయాదవ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్రప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రాజు, వెంకన్న పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం
## తాగునీటి ట్యాంక్ ధ్వంసం


ధ్వంసమైన మంచినీటి ట్యాంక్

కొండమల్లేపల్లి, జూలై 16 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండలంలోని కేశ్యతండా గ్రామపంచాయతీలోగల జోగ్యతండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకోసం మంచినీటి ట్యాంకును ధ్వంసం చేసిన ఘటన బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. జన్మభూమి పథకంలో భాగంగా 20ఏళ్ల క్రితం జోగ్యతండాలో తాగునీటి ట్యాంకును నిర్మించారు. జోగ్యతండా గ్రామానికి చెందిన రాము, చంద్రకళ పేరున ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేకపోవడంతో ట్యాంక్‌ను కూలగొట్టి ఇదే స్థలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలనుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొంతమంది గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకురాగా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ట్యాంకును ఎందుకు కూల్చారని ప్రశ్నించారు. వాటర్ ట్యాంక్ తమ స్థలంలో నిర్మించారని, అందుకోసమే కూల్చుతున్నామని సమాధానం ఇచ్చారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి గుండాల వెంకటయ్యను వివరణ కోరగా మంచినీటి ట్యాంకును ధ్వంసం చేసిన రమావత్ రాముపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు


నాగార్జునసాగర్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ ముత్తయ్య

నాగార్జునసాగర్, జూలై 16(ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సాగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. బుధవారం ఆయన సాగర్ హిల్‌కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయిని సాగు చేసినా, విక్రయించినా, రవాణా చేసినా పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడవద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు సతీష్, చంద్ర, వెంకటయ్య, గురునాథరావు తదితరులు పాల్గొన్నారు.

**ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి**

పెద్దవూర, జూలై 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రజలు, వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్ఐ వై.ప్రసాద్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఆయా కిరాణ దుకాణ యజమానులతో పోలీస్‌స్టేషన్‌లో రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వెంట ఉన్న కిరాణ దుకాణాల వాహనాలు పార్క్ చేయకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో దుకాణ యజమానులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

P పబ్లిక్ డిమాండ్
PUBLIC DEMAND

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

డిండి మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతుంది. రాత్రి సమయంలో వాగులనుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని డిండి వాగుతోపాటు వావిల్‌కోల్, కందుకూరు, నెమలిపూర్, గోనబోయినపల్లి, బ్రహ్మణపల్లి వాగుల నుంచి ఇసుక తోడి రూ.5వేలకు ట్రాక్టర్ విక్రయిస్తున్నారు. డిండి ప్రాజెక్టు ఎగువన వాగు నుంచి ఇసుక తీసి మండల కేంద్రానికి తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులు నామమాత్రంగా ఫైన్‌లు వేసి విడిచిపెడుతున్నారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఓ వైపు ముఖ్యమంత్రి అధికారులను ఆదేశిస్తున్నా, ఇక్కడ మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి-డిండి)

## ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి

● రైతుసంఘం ఆధ్వర్యంలో ఎన్నెస్పీ ఈఈకి వినతి


ఈఈ వెంకటయ్యకు వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

మిర్యాలగూడ, జూలై 13(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నీరు విడుదల చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్రనేత డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం రైతుసంఘం ఆధ్వర్యంలో ఎన్నెస్పీ ఈఈ వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురవకపోవడంతో ఆయకట్టు రైతులు కాల్వ నీటికోసం ఎదురుచూస్తున్నారన్నారు. సాగర్ ప్రాజెక్టుకు రోజూ 50 వేలకు పైగా క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు. సాగర్ ప్రస్తుత నీటిమట్టం 560 అడుగులకు చేరిందన్నారు. కాల్వ ద్వారా సాగునీరు విడుదల చేసే వానాకాలం సాగుపనుల్లో ఉన్న రైతులందరికీ మేలు చేసి ఆదుకోవాలని కోరారు. ఖరీఫ్ పంట కాలానికి నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పాల్వాయి రాంరెడ్డి, మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాసరెడ్డి, పోలేపల్లి గోవింద్, గాయం వీరారెడ్డి, లిఫ్ట్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు పాదూరి శశిధర్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, కోటిరెడ్డి, చౌగాని వెంకన్న, వస్కుల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లిలో గ్రామదేవతలకు పూజలు


తక్కళ్లపల్లిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

చింతపల్లి, జూలై 16(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండల పరిధిలోని తక్కలపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో వర్షాలు కురువాలని కోరుతూ బుధవారం ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సంయుక్తమ్మ, ప్రజల ఆధ్వర్యంలో గ్రామదేవతలకు అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, పురోహితుడు వైద్యుల రవీంద్రనాథ్‌శర్మ, కోఆప్షన్ సభ్యుడు పోతగోని రామస్వామి, కర్రె మల్లప్ప, ముద్దం మల్లేష్‌గౌడ్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నేడు చింతపల్లి సాయిసన్నిధిలో వరుణయాగం**

చింతపల్లి, జూలై 16(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలకేంద్రంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం వరుణయాగం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య బుధవారం తెలిపారు. ఆలయంలోని బాబా విగ్రహానికి పంచామృతాభిషేకంతో పాటు వర్షాలు కురువాలని కోరుతూ వరుణ హోమం, జప కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

**కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు రేపు**

మిర్యాలగూడ టౌన్, జూలై 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లక్ష్మీ సరస్వతి సహిత కనకదుర్గ ఆలయంలో రేపు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు, మునిసిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం అమ్మవారిని శాకాంబరి అవతారంలో అలంకరించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. s

## రెండు ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు కేటాయించాలి

దేవరకొండ, జూలై 16(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో రెండు ఎంపీపీ, రెండు జడ్పీటీసీ స్థానాలు కేటాయించాలని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన నాయకులు బుధవారం దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దేవరకొండ నియోజకవర్గంలో 50వేలకుపైగా ఎస్సీ జనాభా ఉందని, రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు నాయకులు పొట్ట మురళీ, అంకూరి నర్సింహ, ఎర్ర కృష్ణ, అందుగుల సైదులు, భిక్షపతి తెలిపారు.